జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 27 సెప్టెంబర్ 2025 పేజీలు : 14



2 లో..

ఈనెల 27న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాల పంపిణీ

## గ్రామ పంచాయతీ ఎన్నికలను సవ్యంగా,
# శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి



నల్గొండ సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి ప్రతినిధి):

నల్గొండ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలను సవ్యంగా, శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి గ్రామపంచాయతీ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో కోరారు. శుక్రవారం ఉదయాదిత్య భవన్లో గ్రామపంచాయతీ ఎన్నికలపై స్టేజి 1, స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులు, సహాయ రెటర్నింగ్ అధికారులకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఎన్నికలలో సొంత నిర్ణయాలను తీసుకోవద్దని, రాజ్యాంగబద్ధంగా నిర్వహించే ఎన్నికలలో తప్పులు జరిగితే చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని తెలిపారు. ఎన్నికల...మిగతా 2లో



## నోడల్ అధికారులు వారి విధులలో ఎలాంటి తప్పులు దొర్లకుండా నిర్వర్తించాలి

2 లో..

### స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్

**గ్రామ పంచాయతీ ఎన్నికల విధుల నిర్వహణకై నియమించబడిన నోడల్ అధికారులు వారి విధులలో ఎలాంటి తప్పులు దొర్లకుండా నిర్వర్తించాలని స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్ కోరారు.**



## పత్తి పంట వర్షార్పణం...

వార్త 11లో

### భూసంస్కరణల కోసం విరోచిత
## పోరాటం చేసిన ధీర వనిత చాకలి ఐలమ్మ

- ఘనంగా చాకలి ఐలమ్మ 130వ జయంతి
- బూరుగడ్డలో ఘనంగా చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
-మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

2 లో..



## పీఎంఏవైజీ సర్వే యాప్ లో వివరాలు నమోదు చేయాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్

సూర్యాపేట కలెక్టరేట్,సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి పీఎంఏవైజీ సర్వే యాప్ లో వివరాల నమోదు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లాలోని గృహ నిర్మాణ శాఖ డిఈ,ఏఈలతో వెబ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.పీఎంఏవైజీ సర్వే యాప్ లో ఈనెల 30లోగా వివరాలు నమోదు చేయడానికి చివరి తేదీగా నిర్ణయించినందున వివరాల నమోదు వేగవంతం చేయాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల మార్ అవుట్ వారంలో పూర్తి చేయాలని ఆదేశించారు.



# నోడల్ అధికారులు వారి విధులలో ఎలాంటి తప్పులు దొర్లకుండా నిర్వర్తించాలి

**స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్**

**నల్గొండ సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

గ్రామ పంచాయతీ ఎన్నికల విధుల నిర్వహణకై నియమించబడిన నోడల్ అధికారులు వారి విధులలో ఎలాంటి తప్పులు దొర్లకుండా నిర్వర్తించాలని స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్ కోరారు. శుక్రవారం తన చాంబర్లో గ్రామపంచాయతీ ఎన్నికల నోడల్ అధికారులతో ఆయన గ్రామపంచాయతీ ఎన్నికల సన్నద్ధత సమావేశాన్ని నిర్వహించారు. గ్రామపంచాయతీ ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దని, ముఖ్యంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, బ్యాలెట్ పేపర్ల ముద్రణ, ట్రాన్స్పోర్ట్, ఎన్నికల వ్యయ నిర్వహణ, తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ కేంద్రీకరించాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన నియమావళి పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, నోడల్ అధికారులుగా



నియమించబడిన శాఖల అధికారులు వారి శాఖలో పనిచేసే సిబ్బంది సేవలను ఎన్నికలలో వినియోగించుకోవాలని చెప్పారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించాలని, ఎక్కడ అపోహలకు తావివ్వ వద్దని అన్నారు. జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, నోడల్ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. కాగా గ్రామపంచాయతీ నోడల్ అధికారులుగా ఈ క్రింది అధికారులు నియమించబడ్డారు. మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారిగా జిల్లా విద్యాశాఖ అధికారి, బిక్షపతి, బ్యాలెట్ బాక్స్ ల నిర్వహణ నోడల్ అధికారిగా సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ డి సుజాత, ట్రాన్స్పోర్ట్ మేనేజ్మెంట్ నోడల్ అధికారిగా జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి లావణ్య, ట్రైనింగ్ మేనేజ్మెంట్ నోడల్ అధికారిగా గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, మెటీరియల్ మేనేజ్మెంట్ నోడల్ అధికారిగా డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, ఎన్నికల ప్రవర్తన నియమావళి, ఎన్నికల నిర్వహణ నోడల్ అధికారిగా నల్గొండ ఆర్డిఓ, సిపిఓ వై. అశోక్ రెడ్డి, ఎన్నికల వ్యయ నిర్వహణ నోడల్ అధికారిగా డిసిఓ పత్యా నాయక్, ఎన్నికల పరిశీలకుల నోడల్ అధికారిగా జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జి. వి. రమేష్, బ్యాలెట్ పత్రాల నోడల్ అధికారిగా జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, మీడియా కమ్యూనికేషన్ నోడల్ అధికారిగా డిపిఆర్ఓ వెంకటేశ్వర్లు, హెల్ప్ లైన్ కంప్లైంట్స్ నోడల్ అధికారిగా జిల్లా జడ్పీ సీఈవో శ్రీనివాసరావు, నివేదికల నోడల్ అధికారిగా డిపిఓ కార్యాలయ ఏవో ఎస్ కృష్ణను జిల్లా కలెక్టర్ నియమించారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలను సవ్యంగా, శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)





నోటిఫికేషన్ జారీ అయినప్పటి నుండి ప్రతి ఉద్యోగి ఎన్నికల సంఘం నియంత్రణలో పనిచేయాల్సి ఉంటుందని, అందువల్ల తప్పులు జరగకుండా ఎన్నికల సంఘం జారీచేసిన హ్యాండ్ బుక్ ను, ఇతర నియమ, నిబంధనలను పూర్తిగా చదవడమే కాకుండా, ముఖ్యమైన అంశాలను మార్కు చేసుకోవాలన్నారు. ఏ పోలింగ్ కేంద్రంలో రీపోల్ అన్నది లేకుండా చూడాలని, అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులను కల్పించడంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్యను ఆదేశించారు. విధుల నిర్వహణలో అన్ని అంశాలను దృష్టిలో ఉంచుకోవాలని, పోలింగ్ కేంద్రాలలో సరైన వెలుతురు, ఇతర మౌలిక వసతులు ఉండాలన్నారు. ఓటింగ్ కంపార్ట్మెంట్ ఏర్పాటులో పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా యంత్రాంగం తరపున ఎన్నికల విధులకు నియమించే ఉద్యోగులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు టి ఏ, డి ఏ లు సైతం చెల్లించడం జరుగుతుందని, అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేసి గ్రామపంచాయతీ ఎన్నికలను జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, గృహ నిర్మాణ పిడి రాజ్ కుమార్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్, మాస్టర్ ట్రైనర్ బాలు, తదితరులు ఉన్నారు.

# ఈనెల 27న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాల పంపిణీ





**నల్గొండ సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ఈనెల 27 న 12.30 గంటలకు నల్గొండ మండలం, అన్నారెడ్డి గూడెం కు సంబంధించిన లబ్ధిదారులకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాల వద్ద ఉన్న అశోక గార్డెన్ లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలను అందజేస్తారని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. అలాగే మధ్యాహ్నం ఒకటిన్నర గంటలకు కనగల్ మండలం, తెలకంటి గూడెంలో ఇందిరమ్మ ఇండ్ల సామూహిక గృహ ప్రవేశ కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారని చెప్పారు. పై రెండు కార్యక్రమాల నేపథ్యంలో శుక్రవారం ఆమె కనగల్ మండలం తెలకంటి గూడెం, నల్గొండ మండలం అన్నారెడ్డి గూడెంలలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉదయం 8.30 గంటలకు నల్గొండ జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయానికి చేరుకుంటారని,10 గంటలకు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని కొండా లక్ష్మణబాపూజ విగ్రహానికి పూలమాల అలంకరిస్తారని, అనంతరం 11 గంటలకు నల్గొండ పట్టణంలోని ఐటిఐ సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన ఏటీసీ సెంటర్ ను ప్రారంభిస్తారని తెలిపారు. మంత్రి పర్యటన నేపథ్యంలో తెలకంటి గూడెం, అన్నారెడ్డి గూడెం లలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, తదితరులు ఉన్నారు.

# భూసంస్కరణల కోసం విరోచిత పోరాటం చేసిన దీర వనిత చాకలి ఐలమ్మ

**- ఘనంగా చాకలి ఐలమ్మ 130వ జయంతి**

**- బూరుగడ్డలో ఘనంగా చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హుజూర్ నగర్ రూరల్, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):**

నాటి నైజాం ప్రభుత్వంలో భూసంస్కరణల కోసం విరోచిత పోరాటం చేసిన దీర వనిత చాకలి ఐలమ్మ అని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హుజూర్ నగర్ మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో చాకలి ఐలమ్మ 135 వ జయంతి సందర్భంగా మాజీ ఎంపీపీ గూడెపు శ్రీను ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సామాజిక న్యాయానికి కట్టుబడి బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్ కల్పించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వీరనారి చాకలి ఐలమ్మకు గుర్తింపుగా కోటి ఉమెన్స్ యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టడమే కాకుండా వారి పేరుకు తగ్గట్టుగా వందల కోట్లతో అభివృద్ధి చేసి దేశంలోనే అగ్రగామి యూనివర్సిటీగా నిలిపేందుకు కృషి చేస్తున్నామని మంత్రి అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ వారి చరిత్ర విద్యార్థులకు తెలిసేలా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశ చరిత్రలో మొదటిసారిగాతెలంగాణ ప్రభుత్వంలో తాను చైర్మన్ గా ఉన్నా కమిటీ 3.70 కోట్ల మందిని ఇంటింటి సర్వే నిర్వహించి బి సి కులగణన చేసిందని, రాష్ట్రంలో 50% బీసీలు ఉన్నారని మా ప్రభుత్వం బీసిలకు విద్యలో, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు రాష్ట్ర క్యాబినెట్, శాసనసభలో బిల్లును ఆమోదించి చట్టం చేశామని బీసీలకు అన్ని విధాల సహాయం చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకెళ్తున్నామని తెలిపారు. గ్రామంలో పలు సిసి రోడ్లు నిర్మించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు రాధికా అరుణ కుమార్, బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పెద్దలు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి



**కోదాడ టౌన్, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):**

తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పోరాటం భావితరాలకు స్ఫూర్తిదాయకమని కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం ఐలమ్మ జయంతి సందర్భంగా కోదాడ పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్న ఆమె విగ్రహానికి పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పిల్లుట్ల శ్రీనివాస్, మాజీ సర్పంచులు పారా సీతయ్య సత్తి బాబు, ఎర్నేని బాబు రజక సంఘం నాయకులు మరియు అన్ని పార్టీల నాయకులు పట్టణ ప్రముఖులతో కలిసి  పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమికోసం, భూక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం ఐలమ్మ చూపిన తెగువ మహిళ లోకానికి మేలుకొలుపు అన్నారు. నేటి యువత ఆమెను ఆదర్శంగా తీసుకొని ఆమె చూపిన బాటలో నడవాలి అన్నారు. రజకుల సంక్షేమానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పిల్లుట్ల శ్రీనివాస్, మాజీ సర్పంచులు పారా సీతయ్య, సత్తి బాబు, ఎర్నేని బాబు, నూనె సులోచన, పాలూరి సత్యనారాయణ, చింతా బాబు మాదిగ,సట్టు నాగేశ్వరరావు, పిల్లుట్ల కృష్ణయ్య, సట్టు ఎల్లయ్య, కోటయ్య, స్వామి, ఊల్లెందుల లింగయ్య, భూమా శ్రీను, నాగేందర్, పాల్గొన్నారు.

# శ్రీ మహాలక్ష్మి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు

## వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**కోదాడ టౌన్, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు అమ్మవారు భక్తులకు శ్రీ మహాలక్ష్మి దేవి రూపంలో దర్శనం ఇచ్చారు. వేద పండితులు  ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శరన్నవరాత్రుల ఉత్సవాలు సందర్భంగా దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని దాతలు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, సెక్రటరీ కోట తిరుపతయ్య, బ్యాటరీ చారి బాడిశా సత్యం, అన్నదాన నిర్వాహకులు హనుమంతరావు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా కనకదుర్గమ్మ నవరాత్రి వేడుకలు





## మహాలక్ష్మి దేవిగా అమ్మవారి దర్శనం

## కరెన్సీ నోట్లతో అలంకరణ, విశేషంగా సామూహిక కుంకుమార్చనలు

## కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్న కాలనీ మహిళలు

**చిట్యాల సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

నల్గొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో పదో వార్డులో శ్రీ శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ముత్యాలమ్మ గూడెం ఆధ్వర్యంలో శ్రీ కనకదుర్గమ్మ నవరాత్రి ఉత్సవాలు ఐదవ రోజు శుక్రవారం ఘనంగా జరుగుతున్నాయి. అమ్మవారు మహాలక్ష్మిదేవి గా, గులాబీ రంగు వస్త్రంలో భక్తులకు దర్శనమిచ్చారు. కాలనీవాసులు ఉత్సవ కమిటీ సభ్యులు అమ్మవారికి చక్కెర పొంగలి, పులిహోర, దద్దోజనం, కొబ్బరి లడ్డులు, నైవేద్యంగా సమర్పించారు. కరెన్సీ నోట్లతో అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరణ చేశారు. మహిళలు విశేషంగా సామూహిక కుంకుమార్చనలు, అమ్మవారి మాల దారాలతో ఉన్న భవాని మాలదారులు భజనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తీగల శివ, బెల్లం నవీన్ కుమార్, కంభంపాటి సతీష్, బోయ సురేష్, గండూరి రామకృష్ణ, ఐల్లాపురం నరేష్, చింతపల్లి ప్రవీణ్, సాయినాథ్ శివ, సిలువేరు రిశ్వంత్, గండూరి భాను, గూడ అఖిల్ కుమార్, సిలువేరు రవి, బత్తుల రమేష్, అభిషేక్, తీగల శ్రీకాంత్, ప్రదీప్, వరప్రసాద్, కాలనీవాసులు మహిళలు పాల్గొన్నారు



# పాసీజం ముసుగులో భారత ప్రభుత్వం ముందుకు దూసుకు పోతుంది

## తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య

## దేశ భౌవిషత్తు మార్చేది యువకులే న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు గౌని ఐలయ్య

## విజయవంతంగా ముగిసిన (పి వై ఎల్) రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు

**కోదాడ టౌన్ ,సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):**

. కోదాడ పట్టణంలోని లాల్ బంగ్లాలో రెండోవ రోజు జరిగిన రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులో మతం ఫాసిజం అనే అంశంపై తెలంగాణ విద్యావంతులు వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య బోధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని యువకులను మోసం చేశారని దాదాపు 11 సంవత్సరాలు అధికారం చేపట్టి 22 కోట్ల ఉద్యోగాలు ఇచ్చి ఉండాలి కానీ ఇవ్వకుండా యువకులను మతం పేరుతోనే వివిధ పథకాల పేరుతోనే తప్పు దోవా పట్టించారని వారు అన్నారు. రాష్ట్రంలో కూడా అదే పరిస్థితి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న మాట మార్చారుఅని, ఉద్యోగ భృతి, ఉద్యోగ కేలండర్ ప్రకటించకుండా కల్లబొల్లి మాటలతో పబ్బం గడుపుతున్నాయని పాలకుల విధానాలు మాత్రం మార్చుకోలేదని వారు అన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ గంజాయి మాదకదుర్గాలు విపరీతంగా రాజ్యమేలుతున్నాయని రోజు రోజుకు బెల్ట్ షాపులు ఎక్కువై వాటిని నియంత్రించాల్సిన పాలకులు వైన్స్ టెండర్ల పేరుతో రాష్ట్రం లో వైన్స్ షాపులకు టెండర్లు 2 సంవత్సరాలకు ఒకసారి తూచా తప్పకుండా పిలుస్తుందని విపరీతంగా వైన్స్ షాపులు పెంచి యువకులు, ప్రజలను చెడు వ్యసనాలకు బానిసలుగా చేస్తుంది అని ఇటువంటి తరుణం లో యువజన సంగం గా పోరాటాలు చెయ్యాలని యువకులను ఉత్తేజపరిచే విదంగా మాట్లాడుతూ ప్రగతిశీల యువజన సంఘం యువతను చైతన్యవంతులను చేసి యువజన పోరాటాలను నిర్మించాలని భారతదేశంలో యువజన పోరాటాలు అవసరం అన్నారు. యువకులు రాజకీయంగా




ప్రపంచ వ్యాప్తంగా అమెరికన్ సామ్రాజ్యవాదం పేద దేశాలపై ఆధిపత్యం చాలాయిస్తుంది అని ఇటువంటి అమెరికాకి భారత ప్రభుత్వం నరేంద్ర మోడీ స్వాగతం పలుకుతున్నారు. భారత ప్రభుత్వం సిగ్గుపడాల్సిన పరిస్థితి వచ్చిందని, ఒక పక్క రష్యా దేశం ఉక్రెయిన్ పై దాడులను కొనసాగిస్తుందన్నా, పాలస్తీనాపై ఇజ్రాయిల్ మారణహోమాన్ని సృష్టిస్తుందన్నా, గాజా నగరాన్ని స్మశానం చేసినా నోరు విప్పని మోడీ సామ్రాజ్యవాదుల మధ్య ఆధిపత్యం ప్రపంచ యుద్ధాలకు దారితీసే ప్రమాదం ఉందన్నారు. దీనిని ఖండించాల్సిన భారత ప్రభుత్వం కనీసం మాట్లాడలేని స్థితిలో ఉందన్నారు. భారతదేశంలో అనేక రకాల సమస్యలు రోజురోజుకు పెరిగిపోతూ ప్రజల జీవనవిధానంకి భారమైపోతుందన్నారు. ప్రజల మధ్య అసమానతలు పెరిగి సమాజం దోపిడీకి గురవుతుందన్నారని, పాలిస్తున్న పాలకులు మతోన్మాదం ముసుగులో ఆర్ఎస్ఎస్ భావజాలంతో ప్రజలను భ్రమలో ఉంచారన్నారు. ముస్లిం మైనారిటీలపైన, కమ్యూనిస్టులపైన, హేతువాదులపైన మతోన్మాద బిజెపి ప్రభుత్వం యుద్ధం ప్రకటించిందన్నారు. ప్రజలను చంపేస్తామంటూ నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారన్నారని దేశంలో ఆవు పెడికి ఇచ్చిన విలువ చిన్న పిల్లలకు పౌష్టికహారానికి నిధులు కల్పించటం లేదని రోజుకి 131 మంది ఆకలి పోరాటంలో మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆకలితో అలమటిస్తున్న వారిని పట్టించుకోకుండా ట్రంపుకి స్వాగతం పలకడం సిగ్గుచేటుగా ఉన్నదని ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున మరో పోరాటానికి యువకులు సిద్ధం కావాలని యువకులకు పిలుపునిచ్చారు.

న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు గౌని ఐలయ్య మాట్లాడుతూ చైతన్యవంతులై సమాజంలో జరుగుతున్న అసమానతలపై, దోపిడీలపై ఉద్యమించాలని దోపిడి, అవినీతి లేని సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం అవ్వాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్ కుమార్ యువకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మోకాళ్ళ రమేష్, కోలా లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు వనమాల గొర్రెపాటి రమేష్, వనమాల సత్యం, రాష్ట్ర సహాయ కార్యదర్శులు బేజాడి కుమార్, పర్శిక రవి, ఎం సిద్దేశ్వర్, రాష్ట్ర కోశాధికారి ధరావత్ రవి, జిల్లా అధ్యక్షులు నల్గొండ నాగయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రవి, మోతిలాల్, బి వి చారి, సిద్ధులు, సిద్దేశ్వర్, ఉమాశంకర్, మనోహర్, చింతా నరసింహారావు, ఆరుమూళ్ళ తిరుపతి, బట్టు చైతన్య, వెంకటస్వామి, ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

విప్లవాభివందనాలతో...
ధరావత్ రవి
ప్రగతిశీల యువజన
సంఘం(పివైఎల్) రాష్ట్ర కోశాధికారి
8096882222.

# నయా నగర్ లో ఘనంగా శ్రీ దేవి శరన్నావరాత్రి ఉత్సవాలు



**కోదాడ టౌన్, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని నయా నగర్ 13వ వార్డులో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆజారామంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం అమ్మవరు భక్తులకు మహాలక్ష్మి రూపంలో దర్శనం ఇచ్చారు.పీటలపై దంపతులు కూర్చుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సుమారు 2000 మంది భక్తులకు అన్నదాతలుగా పాశం మదన్ మోహన్, లక్ష్మీ సామ్రాజ్యం, పాశం కృష్ణమోహన్ శ్రీ అపర్ణ దంపతులు వ్యవహరించి అన్నదానాన్ని ప్రారంభించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నయా నగర్ శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలు కమిటీ సభ్యులు భక్తులు ఉన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం కమిషనర్ చింతా వేణు,

## గలమెత్తి భూ పోరాటానికి నాంది పలికిన వీర వనిత చాకలి ఐలమ్మ

## ఉద్యమకారుల పోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జానకి రెడ్డి

## నందికొండ మున్సిపాలిటీలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)**

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు,శుక్రవారం చాకలి ఐలమ్మ130వ జయంతి సందర్భంగా నందికొండ మున్సిపల్ కమిషనర్ చింతా వేణు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు,ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ సేవలను ఆయన కొనియాడారు,తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత,తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత,ఆమె చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం అన్నారు, అనంతరం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాయితి జానకి రెడ్డి మాట్లాడుతూ గలమెత్తి భూ పోరాటానికి నాంది పలికి దోపిడి దారుల నుంచి విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ,ఆమె బహుజన ఆత్మ గౌరవానికి పోరాడిన గొప్ప వీర వనిత అని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,ఉద్యమ కారులు,మాజీ కౌన్సిలర్ హిరేకార్ రమేష్ జి,రెవెన్యూ ఆర్ఐ దండ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ అధికారులు అర్చన,మల్లేష్, మహేష్,సైదారావు,వార్డు అధికారులు శ్రీనివాస రావు,మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మహాలక్ష్మీ అవతారంలో కనకదుర్గ అమ్మవారు

## - భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన పూజలు



నిడమనూరు ,సెప్టెంబర్ 26(ప్రజాజ్యోతి): నాగార్జునసాగర్ నియోజకవర్గంలో నిడమనూరు మండలంలోని రాజన్నగూడెం , నారమ్మగూడెం, తుమ్మడం, ముప్పారం, గ్రామాల్లో శు క్రవారం కనకదుర్గ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం ఐదోవ రోజు దుర్గామాత అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది .అనంతరం కుంకుమార్చన పూజ కార్యక్రమాన్ని మహిళలంతా నిర్వహించినట్లు ఆలయ పూజారులు మోహన్ శర్మ, శ్రీనివాస్ శర్మలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కుంకుమార్చన దైవ కార్యక్రమాన్ని నిర్వహించి అమ్మవారి దయతో ప్రజలందరూ అష్ట ఐశ్వర్యాలతో తులాగతుగుతూ, ఆయురారోగ్యాలతో ఉండాలని పంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు ,పెద్దలు ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

# విద్యుత్ స్తంబాలు ఏర్పాటు చేయాలనీ వినతి పత్రం అందజేసిన మాజీ కౌన్సిలర్

**భువనగిరి,సెప్టెంబర్ 26**

(ప్రజాజ్యోతి)భువనగిరి,పట్టణం లోని 30వ వార్డు పహాడీనగర్లో మిడిల్ పోల్స్,మరియు నూతన పోల్స్ ఏర్పాటు చేయాలని విద్యుత్ ఏ.ఈ సాయినాథ్ కి వినతి పత్రం అందజేసిన,మాజీ కౌన్సిలర్ లయీక్ అహ్మద్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పహడినగర్ లో పోలుకు,పోలుకు మధ్య గ్యాప్ ఎక్కువ,ఉండడం వల్ల వర్షాకాలంలో ఇబ్బంది ఎదురవుతుందని ఏ ఈ కి వివరించడం జరిగిందని అన్నారు.సానుకూలంగా స్పందించిన విద్యుత్ ఏ ఈ వెంటనే సమస్యను పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడం తో ప్రత్యేక ధన్యవాదములు తెలపడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం లో వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# దుర్గాదేవి ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలి

**రామన్నపేట సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి**

దుర్గాదేవి అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండి గ్రామం సుభిక్షంగా ఉండాలని ఇడెం స్మారక సేవా సంస్థ అధ్యక్షులు ఇడెం రాధా శ్రీనివాస్కోరారు. శుక్రవారం నాడు దుర్గాదేవి శరన్నవరాత్రుల్లో భాగంగా వెల్లంకి గ్రామంలోని శివాలయం వద్ద ఏర్పాటుచేసిన మహాలక్ష్మి అవతారంలో వెలసిన అమ్మవారికి దూలం గోపాల్ మరియు ఆయన సతీమణి జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారి పట్టుచీరను డ్రా పద్ధతిలో తీయనుండగా 100 టోకెన్లను 5100 రూపాయలు పెట్టి కొనుగోలు చేశారు. వీరి వెంట తాటిపాముల శేఖర్గౌడ్, ఐటి పాముల పెద్దులు, గంజి భాస్కర్ భార్గవి, గుర్రం మహేష్, దుర్గాదేవి ఉత్సవ కమిటీ అధ్యక్షులు వనం ఉపేందర్, శివాలయ పూజారి విద్యాసాగర్ శర్మ మరియు భక్తులు పాల్గొన్నారు.



# దసరా నుంచి ఫ్లై ఓవర్ పనులు షురూ





## మంత్రి కోమటిరెడ్డి ప్రారంభిస్తారు

## - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 26,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ ట్రాఫిక్ ఇక్కట్లు తీర్చే ఫ్లై ఓవర్ బ్రిడ్జిల నిర్మాణ పనులు విజయదశమి నుండి ప్రారంభం కానున్నట్లు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ లోని రాష్ట్ర ఆర్ అండ్ బి, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కార్యాలయంలో జాతీయ రహదారి అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ పాల్గొన్నారు. పట్టణంలో నందిపాడు చౌరస్తా వద్ద నిర్మించనున్న నూతన ఫ్లైఓవర్ ప్రిపరేషన్ పేపర్ వర్క్ పూర్తి అయిన నేపథ్యంలో మంత్రి కోమటిరెడ్డి కి వివరించడంతో నిర్మాణ పనులకు గ్రీన్ సిగ్నల్ లభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ ఫ్లైఓవర్ నిర్మాణ పనులు ప్రారంభించాలని నిర్ణయించినట్లు, మంత్రి చేతుల మీదుగా పనులు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. నిర్ణీత సమయంలోనే పనులు పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.

# జాగృతి డిగ్రీ పీజీ కళాశాల లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

## ముఖ్య అతిధిగా పాల్గొన్న న్యాయమూర్తి వి,మాధవిలత

**భువనగిరి,సెప్టెంబర్ 26**






(ప్రజాజ్యోతి)భువనగిరి పట్టణం లోని,,జాగృతి డిగ్రీ మరియు పీజీ కళాశాలలో, న్యాయ విజ్ఞాన సదస్సు, మరియు బతుకమ్మ సంబురాలు-ముఖ్య అతిధిగా కార్యదర్శి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ,యాదాద్రి భువనగిరి,జాగృతి డిగ్రీ మరియు పీజీ కళాశాలలో జిల్లా,న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి.మాధవిలత న్యాయ,విజ్ఞాన సదస్సును నిర్వహించారు.మరియు కళాశాల వారు ఘనంగా నిర్వహించిన బతుకమ్మ సంబురాలలో పాల్గొన్నారు. కార్యక్రమం లో న్యాయ మూర్తి విద్యార్థినిలకు వివిధ చట్ట అంశాలపై,అవగాహన కల్పించి మరియు న్యాయ సేవలపై బతుకమ్మ పాటను జిల్లా న్యాయ సేవా సంస్థ వారు రూపొందించగా,ఈ గీతాన్ని భువనగిరి న్యాయవాది జె.వెన్నెల మరియు బృందం ఆలపించి రికార్డు చేయగా విద్యార్థినులు మరియు మహిళా అధ్యాప కులు బతుకమ్మ,ఆటను ఈ పాటతో ఆడారు.విద్యార్థులు మహిళా అధ్యాపకులు తెలంగాణ, సాంప్రదాయ అలంకరణలతో, వివిధ రకాల పూలతో, చూడముచ్చటగా,పేర్చిన బతుకమ్మలతో సందడి చేసారు.ఈ జాగృతి బతుకమ్మ వేడుకలలో, కళాశాల ప్రిన్సిపాల్ సింగనబోయిన మల్లేశం, ప్రత్యేకంగా,న్యాయ మూర్తికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల విద్యార్థునులు అమ్మవారి, రూపులతో అందంగా అలంక రించిన,బతుకమ్మలతో పలు రకాల నృత్యాలతో జాగృతి కళాశాలలో సందడి చేసారు. విద్యార్థులు పేర్చిన బతుక మ్మలకు ప్రథమ ద్వితీయ తృతీయ నగదు బహుమ తులనుఅందచేశారు.ఈ సంబరాల్లో,లీగల్ ఎయిడ్ డెఫన్స్ కౌన్సిల్స్ రాజశేఖర్ నాగరాజు,సాయి శ్రీనివాస్ ప్రకాశ్ రెడ్డి విద్యార్థినిలు విద్యార్థులు కళాశాలఅధ్యాపక బృందం పాల్గొన్నారు.

# మహిళలకు ప్రత్యేక వైద్యుల చె క్యాంపు నిర్వహించిన డా. నాగిని

**పాలక వీడు, సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి):**

ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబ అనే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజు చెవి ముక్కు గొంతు ప్రత్యేక వైద్య నిపుణులు డా. పూజిత, నేరేడుచర్ల వైద్యాధికారి డాక్టర్ నాగిని కలిసి మొత్తం 45 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సల్వాది శ్రీనివాస్, సూపర్ వైజర్ ధనమ్మ, వెంకటేశ్వర్లు, డి ఈ ఓ జ్యోతి, ఎ ఎన్ ఎం రేణుక, హెల్త్ అసిస్టెంట్ నర్సయ్య, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# దశదినకర్మకు హాజరైన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, చల్లమల్ల కృష్ణారెడ్డి

**సంస్థాన్ నారాయణపురం,** సెప్టెంబర్ 26, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు గూదూరు అంజిరెడ్డి సతీమణి విజయమ్మ దశదినకర్మ కార్యక్రమానికి సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చలమల్ల కృష్ణారెడ్డి లు హాజరయ్యారు. శుక్రవారం వెంకటేశ్వర గార్డెన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొని విజయమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాలలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య యాదవ్, పల్లె శేఖర్ రెడ్డి, కురిమిద్ద శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు చిలివేరు అంజయ్య, కలకొండ సంజీవ, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, నాయకులు పల్లె మల్లారెడ్డి, వీరమల్ల యాదయ్య, పందుల యాదగిరి, చిలువేరు రమేష్, పల్లె గోపాల్ రెడ్డి, సీతారాం రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ రాసమల్ల యాదయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు చిలివేరు నరసింహ, నాయకులు చెక్క నరసింహ, బైకని నరేందర్ యాదవ్, అండె నరేష్ యాదవ్, ఏపూరి శివయ్య, బిజెపి నాయకులు, విజయమ్మ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రెండు లిఫ్ట్ లు పూర్తి ఐతే పాలకవీడు మండలం సస్యాశామలం ..మంత్రి ఉత్తమ్

**పాలకవీడు, సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలంలో శుక్రవారం రోజున 30కోట్లతో డబుల్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ...జవహర్ జానపాడు, బెట్టె తండా లిఫ్ట్ ఇరిగేషన్లు పూర్తి ఐతే పాలకీడు మండలం సస్య శ్యామలం అవుతుందని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. పాలకీడు మండలం అలింగాపురం వద్ద అలింగాపురం నుండి రాఘవాపురం వరకు కోటి రూపాయలతో నిర్మించిన మెటల్ లింక్ రోడ్డు ను శుక్రవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గరిడేపల్లి నుండి అలింగాపురం వరకు 30 కోట్లతో డబల్ రోడ్డు నిర్మించానని తెలిపారు. ట్రైబల్ వెల్ఫేర్ ద్వారా హుజూర్నగర్ నియోజకవర్గం లో గరిడేపల్లి మండలంలో లక్య తండా నుండి కాపుర్య తండా వరకు 60 లక్షలతో, పాలకీడు మండలం లో బాపూజీ తండా నుండి ఆర్ %ఽ% బి రోడ్ వరకు 40 లక్షలు, గుండ్లపాడు నుండి దేవలతండా వరకు 3 కోట్లు, రూపాయలతో రోడ్డుపనులకు మంజూరు చేశామని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఆర్డీఓ శ్రీనివాసులు, పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ వెంకటేశ్వర్లు,పంచాయతీ రాజ్ ఈఈ వెంకటయ్యు, తహసీల్దార్ కమలాకర్, మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి, డి ఈ రమాదేవి, ఏ ఈ స్వాతి, మున్సిపల్ అధికారులు, మండల పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు, మాజీ సర్పంచ్ మోటిలాల్, మాజీ ఎం పి పి గోపాల్ నాయక్,బెల్లంకొండ నరసింహారావు, జితేందర్ రెడ్డి, పలు గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ,సెప్టెంబర్ 26,( ప్రజాజ్యోతి ) :**

నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి(చిట్యాల) ఐలమ్మ చూపిన తెగువ భావితరాలకు ఆదర్శప్రాయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) తెలిపారు. శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించు కొని పట్టణంలోని సాగర్ రోడ్ లో ఉన్న ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చూపిన ధైర్య సాహసాలకు ఆనాటి రజాకారులు సైతం వెనకడుగు వేసిన విషయాన్ని గుర్తు చేశారు. అలాంటి మహనీయురాలి త్యాగ ఫలితంగానే నేటి తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంములోకి వెళ్తుందని సూచించారు. చాకలి ఐలమ్మ లాంటి వీరవనీతలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని ఉన్నతమైన ఆశయాలతో ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం టౌన్ అధ్యక్షుడు దుర్గయ్య, బాసాని గిరి, నల్లగంతుల నాగభూషణం తదితరులు ఉన్నారు.



# నియోజకవర్గ అభివృద్ధికి 25 కోట్లు మంజూరు చేసి సహకరించండి..!

## మంత్రి సీతక్కను కోరిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 26,( ప్రజాజ్యోతి**

నియోజకవర్గంలోని గ్రామాలను అభివృద్ధి చేసేందుకు 25 కోట్లు మంజూరు చేయాలంటూ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను కోరారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్). శుక్రవారం హైదరాబాదులోని మంత్రి కార్యాలయంలో ఆమెను కలిసిన ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలంటూ కోరారు. నియోజకవర్గంలో గిరిజనులు నిరుపేదలు ఎక్కువగా ఉన్నందున గ్రామాల సర్వతోముఖాభివృద్ధి కోసం ఎన్ ఆర్ జి ఎస్ ఫండ్స్ నుండి 25 కోట్లు మంజూరు చేయవలసిందిగా కోరారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.





# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 26,( ప్రజాజ్యోతి ):**

తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలను శుక్రవారం మిర్యాలగూడలో ఘనంగా నిర్వహించారు. పలు ప్రభుత్వ కార్యాలయాలలో ఆమె చిత్రపటానికి పూల మేలులు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆదాబ్ హైదరాబాద్ పట్టణంలోని సాగర్ రోడ్ లో ఉన్న ఐలమ్మ విగ్రహానికి ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం నిరంకుశత్వానికి, దేశ్ ముఖ్ ల ఆగడాలకు ఎదురు నిలిచి పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. ఆమె చూపిన పోరాటం నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. సమస్యలపై ఐలమ్మ



పోరాటం ఆదర్శంగా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బాలు నాయక్, లలిత, నల్లగంతుల నాగభూషణం, ఎం ఏ ఆరిఫ్, బలుగూరి శ్రీను, మాజీ ఎంపీటీసీ బాలు, గాదగోని మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# త్రుటిలో తప్పిన పెను ప్రమాదం





## పురాతన ఇళ్లలో ఉండొద్దు

### - గోదాల జానకి రామ్ రెడ్డి

మిర్యాలగూడ, సెప్టెంబర్ 26,( ప్రజాజ్యోతి) :

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పురాతన భవనాలు కుప్పకూలుతున్నాయి. తెల్లవారుజామున పట్టణంలోని 25వ వార్డ్ సంతోష్ నగర్ లో భారీ వర్షాల కారణంగా కొళ్ల శ్రీనివాస్ పురాతన ఇల్లు కూలి భారీ ఆస్తి నష్టం జరుగగా, తృటిలో ప్రమాదం తప్పి స్వల్ప గాయాలతో కుటుంబ సభ్యులు బయటపడ్డారు. సమాచారం తెలిసిన వెంటనే వార్డ్ ఇంచార్జ్ గోదాల జానకిరామ్ రెడ్డి సంబంధిత అధికారులకు సమాచారం అందజేయడంతో మున్సిపల్ కమిషనర్ ఎంఆర్ఓ ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సంఘటన ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఇంకా మూడు రోజుల పాటు వర్షాభావ సూచనలు ఉండడంవల్ల పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు పురాతన కట్టడాలలో నివసించేవారు అప్రమత్తంగా ఉండాలని కోరారు. దగ్గరుండి సహాయక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణు గోపాల్ రెడ్డి, గోవర్ధనచారి,శ్రీనివాస్ రాథోడ్, యశ్వంత్ మున్సిపల్,రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కురుమ సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ జయంతి వేడుకలు



ఆలేరు, సెప్టెంబర్ 26(ప్రజాజ్యోతి):

తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం ఆలేరు పట్టణంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో పలువురు ఆమెకు ఘనంగా నివాళులు అర్పించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో ఉన్న ఆమె విగ్రహానికి కురుమ సంఘం అధ్యక్షుడు ఎగ్గిడి శ్రీశైలం, మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# రాయగిరి చెరువులో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తుల మృతదేహాలు లభ్యం

భువనగిరి,రూరల్,క్రైమ్ సెప్టెంబర్ 26(ప్రజాజ్యోతి)

శుక్రవారం,తేదీ 26.09.2025 న మధ్యాహ్నం సుమారు 01:30 గంటల సమయంలో భువనగిరి టౌన్ కి చెందిన కూరేళ్ల యాదగిరి వృత్తి, శానిటరీ జవాన్ అయిన అతను తన వృత్తి లో భాగంగా బతుకమ్మ, పండుగ ఏర్పాట్ల గురించి భువనగిరి చెరువులో పనులు చేయించు చుండగా,చెరువులో,ఇద్దరు గుర్తు తెలియని మృతదేహాలు కనిపించగా,భువనగిరి పోలీస్ వారికి సమాచారం ఇవ్వగా, పోలీస్ వారు మరియు తన తోటి సిబ్బంది,సహాయంతో మృతదేహాలను బయటకి తీసి చూడగా,అందులో ఒకటి మగ మరియు ఇంకొకటి ఆడ మృతదేహాలు,ఇద్దరివయస్సు సుమారు 50,నుండి,45సం.లు ఉండి గుర్తు పట్టటానికి,వీలు లేనంతగా,కుళ్ళి పోయి ఉన్నాయి.మగ మృతదేహం పై,బ్రౌన్ కలర్ ఫుల్ హండ్స్ షర్ట్,బ్లాక్ కలర్ పాంట్,ఆడ మృతదేహా%శీ% పై పసుపు కలర్ చీర, బ్లౌస్ కలిగి ఉన్నాయని, 4,నుండి,5,రోజుల క్రితం చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు కనిపిస్తుందని అన్న ఫిర్యాదు మేరకు భువనగిరి,రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# కొలనుపాకలో చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు

ఆలేరు, సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి):ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో శ్రీ బాపూజీ రజక సహకార సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ వీరవనిత చాకలి (చిట్యాల) ఐలమ్మ గారి 130వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ రైతాంగ పోరాట యోధురాలు, దొరతనాన్ని ధిక్కరించిన బహుజన దిశా దీప్తి నిప్పుకనక చాకలి ఐలమ్మ గారి పోరాటం అందరికీ ప్రేరణగా నిలుస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బాపూజీ రజక సహకార సంఘం అధ్యక్షుడు మామిడాల బాలమల్లేశ్, మాజీ అధ్యక్షులు మామిడాల నర్సింహులు, సోమయ్య, ఉపాధ్యక్షుడు మామిడాల బాబు, కోశాధికారి మామిడాల భానుచందర్, ప్రధాన కార్యదర్శి మామిడాల అంజయ్య (ఆర్జీపీ), కుల పెద్దలు మామిడాల మైసయ్య, బండి బాలరాజు, డైరెక్టర్లు నిమ్మల రాజయ్య, ఎదునూరి భాస్కర్, బండి శంకర్, మాజీ సర్పంచ్ ల గంగుల శ్రీనివాస్, మోత్కూరి ఐలయ్య, కుల సంఘాల అధ్యక్షులు, అన్ని పార్టీల అఖిలపక్ష నాయకులు గడ్డం నాగరాజు, తెరల శంకర్, భోగ శ్రీనివాస్, గాదె సోమిరెడ్డి, మామిడాల అశోక్, దూదల రమేశ్, మసాపేట రాజు, చడా నాగరాజు, నర్రా రమేష్, సిద్దిరాములు, అంకిరెడ్డి శ్రీను, పరిదే సంతోష్, పుప్పాల మహేష్, మామిడాల కిష్టయ్య, మామిడాల ప్రవీణ్, భాను విఠల్, క్రాంతి తదితరులు హాజరై నివాళులు అర్పించారు.



# భక్తి శ్రద్ధలతో శరన్నవరాత్రులు

## ఐదవ రోజు మహాలక్ష్మి గా అమ్మవారు

హాలియా,-

సెప్టెంబర్27(ప్రజా జ్యోతి)



దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం అమ్మవారు భక్తులకు మహాలక్ష్మి దేవిగా దర్శనమిచ్చారు. హాలియా బస్టాండ్ వద్ద ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత వద్ద హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తి భావంతో ప్రజలు అమ్మవారిని ఆరాధించడం తో అష్ట ఐశ్వర్యాలు పొందవచ్చు అన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్ట ఇశ్వర్యాలతో బాగుండాలని కోరారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ నాయకులు చవ్వాకుల రాజు,వడ్డే సతీష్ రెడ్డి,గడ్డం సోము, రావులపాటి ఎల్లయ్య, సైదులు, బాలకృష్ణ,నవీన్,క్రాంతి చారి, వర్కాల సుధాకర్ రెడ్డి పలువురు యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వాగులపై బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలి: చెక్క వెంకటేష్

ఆలేరు, సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి):ఆలేరు మండలం బహదూర్‌పేట, మంతపురి గ్రామాల్లో వాగులు చిన్న చిన్న వర్షాలకు పొంగిపొర్లి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన వాగులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాగులపై బ్రిడ్జిలు నిర్మించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. వెంటనే యుద్ధ ప్రాతిపదికన బ్రిడ్జిల నిర్మాణం చేపట్టి ప్రజల ఇబ్బందులు తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ముందుకు రాకపోతే సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. స్థానిక రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు వాగులపై బ్రిడ్జి నిర్మాణాలకు అయ్యే ఖర్చులను అంచనా వేసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పేరపు రాములు, కొరటూరి శ్రీనివాస్, రాయపురం శ్రీనివాస్, రాయపురం భాస్కర్, చంద్రయ్య, వస్పరి మధు తదితరులు పాల్గొన్నారు.



# దుర్గామాత కి ప్రత్యేక పూజలు

## శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

మునుగోడు, సెప్టెంబర్ 26,( ప్రజా జ్యోతి)

మునుగోడు పట్టణ కేంద్రంలోని శివరామ ఆలయ క్షేత్రంలో నెలకొల్పి దుర్గామాత శరన్నవరాత్రి భాగంగా మండపాన్ని దర్శించుకుని దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేసిన అమ్మవారికి అలంకరణతో గజమాల వేయించడం జరిగింది అనంతరం చల్మెడులో నూతనంగా ఏర్పడ్డ ఇండియన్ పెట్రోల్ బంక్ నీ డిసిసి బి కుంభం శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రారంభించారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జిల్లా అధ్యక్షులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు



# వర్షాలకు దెబ్బతిన్న పలు ఇళ్ళు పరిశీలించిన అధికారులు





**మిర్యాలగూడ,సెప్టెంబర్ 26, ( ప్రజాజ్యోతి ):**

గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు గాను మిర్యాలగూడలోని పలు వార్డులలో దెబ్బతిన్న ఇండ్లను మున్సిపల్ అధికారులతో కలిసి రెవెన్యూ అధికారులు శుక్రవారం పరిశీలించారు. సంతోష్ నగర్ లో గల కురిమెట్ల వెంకటేశ్వర్లు గృహం పూర్తిగా దెబ్బతినగా, సీతారాంపురం చెందిన కుంచాకూరి కృష్ణవేణి గృహము, టకా రోడ్ల గల సంగీత్ గృహము, మహమ్మద్ జోహార్‌అలి లకు చెందిన గృహములు పాక్షికంగా కూలినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న రెండు రోజులు భారీ వర్షాలు కురిచే అవకాశం ఉన్నందున శిథిలమైన ఇండ్లలో ఉండకుండా సురక్షితమైన ప్రదేశాల్లో ఉండే ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. వారి వెంట డిప్యూటీ తాసిల్దార్ రజనీకాంత్, ఆర్ఐ ఠాకూర్ రామకృష్ణ ఉన్నారు.

# రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం. ప్రభుత్వ విప్

**తుర్కపల్లి మండలం, సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి)**

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు .శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలో పిఎసిఎస్ గోదాముల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యమును నిల్వ చేసుకోవడానికి 38.5 లక్షలతో గోదాముల నిర్మాణం చేపడుతున్నట్టు తెలిపారు. ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు పెద్దపీట వేస్తుందని అన్నారు. పిఎసిఎస్ కు డిసిసిబి చైర్మన్ తో మాట్లాడి 50 లక్షల రూపాయలు విడుదల చేయించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని అన్నారు. రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి ,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, తహసిల్దార్ దేశ్యా నాయక్, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి ,మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ యాదవ్, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ డొంకని వెంకటేష్ యాదవ్, ఓబీసీ సెల్ జిల్లా కోఆర్డినేటర్ దేవరూప్పల ఐలయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్, మండల ఉపాధ్యక్షులు భూక్య రాజారాం నాయక్, పనగట్ల



సుదర్శన్ గౌడ్, ఓ బి సి మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్ గౌడ్, యూత్ అధ్యక్షుడు వల్లపు రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సోన్నాయిల రఘు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కొండ్ర ముత్యాలు, డైరెక్టర్లు చెక్కల మల్లేశం, జల్ల వెంకటేష్, దుంబాల రామచంద్రయ్య, పోరెడ్డి మాధవి లత, గిద్దె అండమ్మ, చింతపండు చంద్రమౌళి, భూక్య నర్సింలు, దాసరి నర్సింలు, బానోతు బిచ్చ, వేముల లక్ష్మీ నరసయ్య, సీఈవోలు నార రమేష్, బొరెడ్డి జనార్దన్ రెడ్డి, నాయకులు అడ్వకేట్ పడాల శ్రీనివాస్, ఎలగల వెంకటేశం, గడ్డమీది నిఖిల్ గౌడ్, బాలు యాదవ్, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పౌష్టిక ఆహారాన్ని అందించడమే పోషన్ అభియాన్ ముఖ్య ఉద్దేశం

నాగారం సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి.

గర్భిణీలకు చిన్నారులకు బాలింతలకు పౌష్టిక ఆహారాన్ని అందించడమే పోషణ్ అభియాన్ ముఖ్య ఉద్దేశమని అంగన్వాడీ సూపర్వైజర్ ప్రమీల అన్నారు.మండల పరిధిలోని పస్తాల అంగన్వాడీ కేంద్రం లో పోషన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్లు సిహెచ్ చంద్రకళ కమల అయాలు తదితరులు పాల్గొన్నారు.



# నాగారం నూతన ఎస్ఐ గా యాకూబ్

**నాగారం సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి.**



నాగారం మండల నూతన ఎస్ ఐ గా ఎస్ కె యాకూబ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.ఆయన నల్గొండ డీసీఆర్బి లో పని చేసి బదిలీ పై ఇక్కడికి వచ్చారు.గతం లో ఇక్కడ పని చేసిన ఐలయ్య సూర్యాపేట కు బదిలీ పై వెళ్ళారు.ఈ సందర్భంగా నూతన్ ఎస్ ఐ మాట్లాడుతూ శాంతి భద్రతలను కాపాడేందుకు కృషి చేస్తానని అన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి



**హాలియా,సెప్టెంబర్27(ప్రజా జ్యోతి) :**

సాయుధ తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 130వ జయంతిని శుక్రవారం హాలియాలో పట్టణ ల్యాండ్రీ వృత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ దొరలకు ఎదురొడ్డి ఉద్యమాలు చేసిన గొప్ప వీరవనిత అని కొనియాడారు.కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు రేపల్లి వెంకటేశ్వర్లు,ఉపాధ్యక్షుడు ఆనముల దుర్గయ్య,ప్రధాన కార్యదర్శి దుండిగల శ్రీను, కోశాధికారి అనుముల అనిల్ కుమార్,సంఘం సభ్యులు అనుముల శ్రీనివాస్,ఖమ్మం పాటి సైదులు,గోలి శంకర్,లక్ష్మయ్య, ఈదమ్మ,గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి.మాజీ ఎమ్మెల్యే

**నాగారం సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి**

ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు.ఈ సందర్భంగా మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామం లో దుర్గా దేవి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతను అలవర్చుకొని దైవ భక్తిని పెంపొందించుకోవాలి అని సూచించారు. దుర్గా దేవి ఆశీస్సులతో మండల ప్రజలు అందరు సుఖ శాంతులతో వర్ధిల్లాలి అని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య గుండగాని అంబయ్య రాంరెడ్డి చిల్లర చంద్రమౌళి కేశగాని అంజయ్య మాజీ ఎం పి టి సి వడ్డే పరుషరాములు కూరం వెంకన్న రాం రెడ్డి తీగళ్ళ ప్రశాంత్ మల్యాల ఆశోక్ బి ఆర్ ఎస్ వి మండల అధ్యక్షులు ఈదుల కిరణ్ బండగొర్ల ఎల్లయ్య ఈరేటి అంజయ్య చిత్తలూరి ఎల్లయ్య చిత్తలూరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# వినూత్న ఆలోచనలతో అద్భుతాల సృష్టి

## – విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఇన్‌టెరిమ్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుబ్బారావు

## విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఘనంగా 'స్కిల్స్ స్ప్రింట్-1.0' హ్యాకథాన్ పోటీలు





**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి)**

ప్రతి ఒక్క విద్యార్థి సమాజానికి, ప్రజలకు ఉపయోగపడేటువంటి తమ వినూత్న ఆలోచనలను ఆచరణలోనికి తీసుకురాగలిగితే అద్భుతాలు సృష్టించవచ్చని విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఇన్‌టెరిమ్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుబ్బారావు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలంలోని దేశ్‌ముఖిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శుక్రవారం'స్కిల్స్ స్ప్రింట్-1.0' పేరుతో హ్యాకథాన్ పోటీలను నిర్వహించారు. 1. ఈ-గవర్నమెంట్, 2. సస్టైనబులిటి %డ% ఎన్విరాన్‌మెంట్, 3. స్మార్ట్ ఎడ్యుకేషన్, 4. హెల్త్ టెక్, 5. మీడియా అండ్ గేమింగ్ టెక్.. థీమ్‌లతో ఈ హ్యాకథాన్‌ను నిర్వహించారు. 8 గంటల పాటు జరిగిన ఈ హ్యాకథాన్‌లో భాగంగా విద్యార్థులు వివిధ రకాల వినూత్న ప్రాజెక్ట్‌లను గురించి వివరించారు. అత్యుత్తమంగా రూపొందించిన ప్రాజెక్టులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం. సుబ్బారావు మాట్లాడుతూ.. విద్యార్థులందరూ కష్టపడి చదవకుండా ఇష్టంతో ప్రయోగాలు చేయడం వలన సమాజంలో ఉన్న సమస్యలకు ఇంజినీరింగ్ రంగం ద్వారా పరిష్కారం వెతికి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించవచ్చన్నారు. సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, రవాణా రంగం, తయారీ రంగం, వ్యవసాయం, ఆటో మొబైల్.... ఇలా ఏ రంగం తీసుకున్నా అందులో ఇంజినీర్ల పాత్రే ఎక్కువగా ఉంటుందన్నారు. విద్యార్థులందరూ వారి ఆలోచననలను స్టార్టప్స్‌గానో, కంపెనీలతో అసోసియేట్ అవ్వడమో చేసి పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలన్నారు. విద్యార్థులందరూ నిర్వహణ నైపుణ్యాలు, కమ్యూనికేషన్, టెక్నాలజీలను అప్‌డేట్ చేసుకోవాలన్నారు. ప్రపంచం ఇంత వేగంగా ముందుకెళ్తుందంటే దానికి కారణం ఇంజినీర్లేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులైన మహిళలందరికీ చీరలు అందజేయాలి

**ఆలేరు, సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి):**



అర్హులైన మహిళలందరికీ చీరలను అందజేయాలని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు రాచకొండ సీత, ప్రధాన కార్యదర్శి మాలోతు సుగుణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బతుకమ్మ పండుగ మహిళలకు ప్రత్యేక మైన పండుగ అని, అలాంటి సందర్భంలో ప్రభుత్వం చీరల పంపిణీని కేవలం పొదుపు సంఘాలకే పరిమితం చేస్తే మహిళలు సహించరని అన్నారు. శుక్రవారం ఆలేరులో ఆలేరులో పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో వారు మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ప్రజలు చెల్లించే పన్నుల ద్వారానే ఈ చీరల పంపిణీ జరు గుతుందని గుర్తు చేశారు. కాబట్టి ప్రతి ఆడపడుచుకీ చీరలు అ ందేలా చూడాలని డిమాండ్ చేశారు. బతుకమ్మ చీరలను కేవలం పొదుపు సంఘాలకే ఇస్తే మహిళల నుండి తీవ్ర వ్యతిరేకత తప్పదని హెచ్చరించారు. అంతేకాకుండా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కూడా ప్రభుత్వం ఏదో ఒక సాకు చెప్పి కోతలు పెడుతోందని విమర్శించారు. ప్రత్యేకంగా మహిళలకు హామీ ఇచ్చిన నెలకు రూ.2500 నేటికీ అందలేదని, భూమి ఉన్నదా లేదా అనే షరతులు పెట్టకుండా భూమిలేని, పేదలకు వెంటనే ఈ సాయం అందించాలని కోరారు. గృహ జ్యోతి పథకంలో కూడా డబ్బులు చాలామంది మహిళల ఖాతాల్లో పడలేదని తెలిపారు. మహిళలకు ఇచ్చిన అన్ని హామీలను తక్షణమే అమలు చేయాలని, లేనిపక్షంలో పీ.ఓ.డబ్ల్యూ ఇతర మహిళా సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తుందని సీత, స్పష్టం చేశారు.

# ధొరను ఢీకొన్న వీర వనిత చాకలి ఐలమ్మ.

**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)**



భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన వీరతెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తనదంటూ ఒక ముద్ర వేసుకున్న వీరవనిత చాకలి ఐలమ్మ అని చేతి వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు చెరుకు పెద్దులు అన్నారు.ఐలమ్మ గారి 130 వ జయంతిని పురస్కరించుకొని అమ్మనబోలు రజక సంఘం ఆధ్వర్యంలో తన చిత్ర పటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు గ్రామంలో ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంగి దండాలు పెట్టే రోజుల్లో ఆమె శివంగిలా గర్జించి ఆమె కొంగు నడుముకు బిగించి దొరను ఎదిరించి నేను పండించిన 40 ఎకరాల పంటను దొరగడికి పంపించను అని ఎదురు తిరిగిన వీరవనిత చాకలి ఐలమ్మ అలాంటి ఐలమ్మను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఐలమ్మ గారి విగ్రహాన్ని ట్యాంక్ బండి పై పెడతామని హామీ ఇవ్వడం జరిగింది. కానీ ఇంతవరకు విగ్రహం ఏర్పాటు చేయలేదు అని అన్నారు ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా నాయకులు ఆమంచి అంజయ్య, దామర వేణు, రమేష్,నరసింహా, శంకరయ్య, వెంకన్న లింగస్వామి గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వర్షానికి ధ్వంసమైన రోడ్లను మరమ్మతు చేయాలి

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి కాంగ్రెస్ నేతల వినతి

**సంస్థాన్ నారాయణపురం,**

సెప్టెంబర్ 26, (ప్రజాజ్యోతి) : గత పది రోజులుగా కురుస్తున్న వర్షాలకు సంస్థాన్ నారాయణపురం మండలంలో దెబ్బతిన్న రహదారులను మరమ్మతు చేయాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డినీ కాంగ్రెస్ నేతలు కోరారు. శుక్రవారం చౌటుప్పల్ మండలంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని కలిసి కాంగ్రెస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. రాచకొండ గుట్టలలోని వ్యవసాయ భూములకు రైతులు వెళ్లే రహదారులు, గ్రామాలకు తండాలకు వెళ్లి రహదారులు పూర్తిగా



దెబ్బ తిన్నాయని తెలిపారు. అలాగే మేళ్లచెరువు లోకి నీరు వచ్చే కాలువలో మట్టిని, రాళ్ల ను తొలగించాలని, , చెక్ డ్యాములు మరమ్మతులు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ, కార్యదర్శి నోముల మాధవ రెడ్డి, నాయకులు ఉప్పల లింగస్వామి, ఉప్పల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శివ ఫ్యాషన్ మెన్స్ వేర్ షాపును ఈ ఎల్ విఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ ప్రారంభించిన

మునుగోడు సెప్టెంబర్, 26,( ప్రజా జ్యోతి)

మునుగోడుమండల కేంద్రంలో ఆహ్వానం మునుగోటి శివ మేరకు నూతన శివ ఫ్యాషన్ మెన్స్ వేర్ షాపు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఈ కార్యక్రమంలో ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్ ,ఫౌండేషన్ సభ్యుల బండమీది కిరణ్ , శివ వీరస్వామి పాల్గొన్నారు



## జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు మేలు



ఆలేరు, సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి):ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్న జిఎస్టి తగ్గింపు సవరణ నిర్ణయాన్ని దేశ ప్రజలకు దసరా, దీపావళి కానుకగా అందించారని, పొద్దుగాల ప్రజలకు ఎంతో మేలు జరిగిందని జిల్లా జిఎస్టి ప్రచార అభియాన్ కో కన్వీనర్ సముద్రాల శ్రీనివాస్ అన్నారు శుక్రవారం ఆలేరు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సుమారు 370 వస్తువులపై జిఎస్టి తగ్గింపుతో నిత్యావసర సరుకుల ధరలు తగ్గుముఖం పట్టి ప్రజలందరికీ మేలు జరుగుతుందని, భారత ఆర్థిక ప్రగతి మరింత వేగంగా ముందుకు సాగుతుందని తెలిపారు.

# వైద్య శిబిరాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ

గరిడేపల్లి,సెప్టెంబర్ 26,(ప్రజా జ్యోతి):

మండల కేంద్రమైన గరిడేపల్లి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని శుక్రవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్యవంతమైన మహిళ -



శక్తివంతమైన కుటుంబం వైద్య శిబిరాన్ని ఆయన తనిఖీ చేశారు.ఈ శిబిరంలో మహిళలకు సంబంధించిన గైనకాలజీ స్క్రీనింగ్ క్యాంపును నిర్వహించారూ.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ ఎన్ఎస్ పి ఏ శిబిరాలను మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ వైద్య శిబిరాల ద్వారా మహిళలు ఏమైనా రుగ్మతలు ఉంటే ముందస్తు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మహిళలు శక్తివంతంగా ఉన్నప్పుడు వారి కుటుంబాలు కూడా ఆరోగ్యవంతంగా ఉంటాయని తెలిపారు.గర్భిణీలు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకొని,మంచి పోషకాహారాన్ని తీసుకోవాలని కోరారు.ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పులు చేయించుకోవాలని సూచించారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలోని అన్ని జాతీయ కార్యక్రమాలకు సంబంధించిన రికార్డులను రిజిస్టర్లను ఆయన పరిశీలించారు.ప్రభుత్వం నిర్వహించే అన్ని కార్యక్రమాలకు సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు.వ్యాక్సిన్ డ్యూ లిస్ట్ ఇచ్చిన అనంతరమే వ్యాక్సిన్ ఇవ్వాలని తెలిపారు.వ్యాక్సిన్ కోల్డ్ చైన్ సిస్టంను కూడా ఆయన పరిశీలించారు. వ్యాక్సిన్ రిజిస్టర్లు ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రావణి,డాక్టర్ నరేష్,సూపర్వైజర్లు ఎన్ అంజయ్య గౌడ్,వెంకటరమణ,స్టాఫ్ నర్స్ యశోద,ఏఎన్ఎంలు కవిత, అంజలి,ఆశా కార్యకర్తలు,గర్భిణీలు,మహిళలు పాల్గొన్నారు.

## మిత్రపక్షాలను మరిచిన కాంగ్రెస్ పార్టీ

గరిడేపల్లి,సెప్టెంబర్ 26,(ప్రజా జ్యోతి):

ఎన్నికల ముందు మిత్రపక్షంగా కొనసాగిన సిపిఐ పార్టీని అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పనులు చేసే సమయంలో మిత్ర పక్షాన్ని మర్చిపోవడం సరైనది కాదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు.గరిడేపల్లి లో ఆయన శు క్రవారం విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని వివిధ అభివృద్ధిలో పనులకు శంకుస్థాపన చేసేందుకు రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వచ్చిన సమయంలో మిత్రపక్షమైన సీపీఐ పార్టీకి కనీస



సమాచారం ఇవ్వకపోవడం దురదృష్టకరమన్నారు.ఎన్నికల ముందు ఓట్ల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని సిపిఐ తో మిత్రపక్షంగా కొనసాగిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సమయంలో మిత్రపక్ష నాయకుల్ని విస్మరించడం సరైనది కాదన్నారు. 2001 సంవత్సరం నుంచి రాష్ట్రంలో అధికారంలు ఉన్న లేకున్నా గానుగబండ గ్రామంలో సిపిఐ పార్టీ కాంగ్రెస్తో కలిసి మిత్రపక్షంగా పనిచేస్తున్నాయని, అధికారం కోసం కాకుండా స్నేహానికి సిపిఐ కట్టుబడి ఉన్నదని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న రోజులలో కూడా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన రచ్చబండ కార్యక్రమంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి కల్మలచెరువు గ్రామం నుంచి గానుగబండ గ్రామానికి వస్తున్న సందర్భంలో కల్మలచెరువు గ్రామ శివారు నుంచి వందలాదిమంది సిపిఐ కార్యకర్తలు ఎర్రజెండాలు పట్టుకొని గానుగబండ గ్రామానికి ఊరేగింపుగా తీసుకురావడం అనే విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గత ఎంపీటీసీ ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిచేందుకు సిపిఐ కృషి చేసిందని తెలిపారు.

# రహదారుల నిర్మాణంలో..... రాజీ లేదు.....

- మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి
- 17 కోట్లతో రహదారుల నిర్మాణ పనులకు శంకుస్థాపన
- నాణ్యత రోడ్లు నిర్మించాలి
- మండల నాయకుల తీరుపై మంత్రి అసహనం

గరిడేపల్లి,సెప్టెంబర్ 26,(ప్రజా జ్యోతి):

నియోజకవర్గంలో రహదారుల నిర్మాణంలో రాజీ పడే ప్రసక్తే లేదని, అన్ని మండల కేంద్రాలలో గ్రామాలలో రహదారులు నిర్మిస్తామని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.గరిడేపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో సుమారు 17 కోట్లతో నిర్మిస్తున్న రహదారుల పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు.గత కొన్ని సంవత్సరాలుగా నియోజకవర్గంలో ని రోడ్లు నిర్మాణంలో నిర్లక్ష్యం వహించడంతో పూర్తిగా దెబ్బతిన్నాయని,వాటి స్థానంలో కొత్తగా రహదారులు నిర్మించేందుకు గరిడేపల్లి మండలానికి 17 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.రహదారులు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని,రోడ్ల నిర్మాణంలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.రోడ్డు నిర్మాణం జరిగే సమయంలో సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని ఆయన సూచించారు.రోడ్ల నిర్మాణంలో నాణ్యత విషయంలో రాజీ పడవద్దని కోరారు.ఈ రహదారులన్నీ నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు.సరైన రహదారుల నిర్మాణం ఉన్న ప్రాంతంలో నే అభివృద్ధి అధికంగా జరుగుతుందని తెలిపారు. మండలంలోని గానుగబండ నుంచి పరెడ్డిగూడెం గ్రామం వరకు కోటి 40 లక్షలతో రెండు కిలోమీటర్లు, గానుగ బండ నుంచి మఠంపల్లి మండలంలోని హనుమంతుల గూడెం వరకు 3.5 కోట్లతో కిలోమీటర్లు,కల్మలచెరువు నుంచి చెవ్వారిగూడెం మీదుగా నేరేడుచర్ల మండలం దర్శించర్ల వరకు 3.5 కోట్లతో 4.6 కిలోమీటర్లు, కల్మలచెరువు నుంచి గానుగ బండ వరకు 2.8 కోట్లతో 4 కిలోమీటర్లు, కల్మలచెరువు నుంచి పాలకీడు మండలంలోని సబ్ స్టేషన్ వరకు 4.2 కోట్లతో 6 కిలోమీటర్లు, కల్మలచెరువు నుంచి బొత్తలపాలెం వరకు 3.5 కోట్లతో 5 కిలోమీటర్లు, కల్మలచెరువు నుంచి సోమలతండా వరకు 84 లక్షలతో 1.2 కిలోమీటర్ల దూరంతో రోడ్లు నిర్మిస్తున్నట్లు ఆయన వివరించారు.అనంతరం గానుగ బండలో ఏర్పాటుచేసిన దుర్గామాత విగ్రహాన్ని దర్శించుకుని అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన కోరారు.పూజా కార్యక్రమంలో పాల్గొన్న మహిళలందరికీ ఆయన బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలిపారు.





## మండల నాయకుల తీరుపై అసహనం వ్యక్తం చేసిన మంత్రి :

గరిడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల తీరుపై మంత్రి ఉత్తమ్ అసహనం వ్యక్తం చేయడమే కాకుండా ఒకింత ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.గానుగ బండ గ్రామంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి అభివృద్ధి పనులపై ప్రజలకు వివరించేందుకు కనీసం మైక్ సక్రమంగా ఏర్పాటు చేయలేకపోవడం పట్ల ఆయన సభా ప్రాంగణంలోనే అసహనాన్ని వ్యక్తం చేశారు.కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్న పనులను ప్రజలకు వివరించకుంటే ఎలా అని ఆయన ప్రశ్నించారు.తమ పర్యటనకు వచ్చినప్పుడు తనతోపాటు నాయకులు ఉండేందుకు,కనిపించేందుకు చూపిస్తున్న శ్రద్ధ గ్రామాలలో నిర్వహిస్తున్న కార్యక్రమాలపై చూపించడం లేదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.అక్కడ నుంచి కల్మలచెరువులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.అక్కడ మాట్లాడుతూ కూడా గానుగ బండలో చేసిన అభివృద్ధి పనులపై వివరిద్దామంటే మైక్ సరిగ్గా పనిచేయలేదని ఇక్కడైనా పనిచేస్తుందా లేదా అని ఆయన అనడం గమనార్హం. మరోసారి ఇలా జరగకుండా మండల పార్టీ బాధ్యులు చూసుకోవాలని ఆయన చురకలు అంటించారు.ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, పంచాయతీరాజ్ ఈఈ వెంకటయ్య,తహసిల్దార్ బండ కవిత,హుజూర్నగర్ సిఐ చరమందరాజు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి,మండల పార్టీ నాయకులు పైడిమర్రి రంగనాథ్,పెండెం శ్రీనివాస్ గౌడ్,మూలగుండ్ల సీతారాం రెడ్డి, గుండు రామాంజిగౌడ్,పరమేష్ తో పాటు పలువురు నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు,మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.2లక్షల ఎల్ఓసి చెక్ అందజేసిన ఎమ్మెల్సీ

హాలియా,సెప్టెంబర్26(ప్రజా జ్యోతి): మండలంలోని శ్రీనాథపురం గ్రామానికి చెందిన పాల్వాయి రవి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా వ్యాధిగ్రస్తునికి ఉన్నత వైద్యం అందించేందుకు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ ఎ సీ కోటిరెడ్డి రూ. 2 లక్షల రూపాయల ఎల్ వో సి ని మంజూరు చేయించి రవి బంధువులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే నియోజక వర్గంలో పలువురికి వైద్య ఖర్చుల నిమిత్తం ఎల్ఓసిలు మంజూరు చేయించి బాధిత కుటుంబాలకు అండగా ఉంటున్నారు.



# దేవి నవరాత్రి ఉత్సవాలకు ఎస్పైకి ఆహ్వానం



మునుగోడు, సెప్టెంబర్, 26, (ప్రజా జ్యోతి)

మునుగోడు మండల కేంద్రంలోని శ్రీ శ్రీశ్రీ శివరామ ఆలయములో జరుగుతున్న దసరా దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనాలని కోరుతూ శుక్రవారం మునుగోడు ఎస్సై ఇరుగు రవి కుమార్ ను ఉత్సవ కమిటీ సభ్యులు,ఆలయ ప్రధాన అర్చకులు కొండోజు నవీన్ కుమార్ శిష్య బృందం కలిసి సాధారణంగా ఆహ్వానించారు.. ఈ సందర్భంగా ఉత్సవ ఆహ్వాన పత్రిక ను అందజేసి శాలువాతో సన్మానించి శివశక్తి పీఠం జ్ఞాపికను అందజేశారు..ఉత్సవ కమిటీ సభ్యులు పెరుమాల్ల ప్రమోద్ కుమార్, అర్చకులు శ్రీరామోజు మహేష్ బొల్లోజు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ లో భారీగా వర్షపాతం నమోదు



నాగార్జునసాగర్ సెప్టెంబర్:26 (ప్రజా జ్యోతి)

నాగార్జునసాగర్ లో శుక్రవారం 9.8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయిందని సి,డబ్ల్యూ,సి,సిబ్బంది తెలిపారు, వివరాల్లోకి వెళితే గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకు భారీగా వర్షపాతం నమోదు,ఈ మధ్యకాలంలో అతిపెద్ద వర్షపాతం నమోదయిందని తెలిపారు,రాత్రి నుంచి ఉదయం వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతోపట్టణంలో రోడ్లన్నీ జలమయం గా మారింది ఈ నేపథ్యంలో ప్రజలు ఇళ్ల లో నుంచి బయటికి రాకుండా చల్లని ఈదురు గాలుల తో కూడిన వాతావరణం నెలకొంది,

## డీఎస్పీగా ఆంజనేయులు ఎంపిక



నార్కట్ పల్లి, సెప్టెంబర్ 26 ( ప్రజా జ్యోతి): మండలంలోని చౌడంపల్లి గ్రామానికి చెందిన జేరిపోతుల ఆంజనేయులు గురువారం విడుదలైన గ్రూప్ వన్ ఫలితాల్లో డీఎస్పీగా 142 ర్యాంక్ సాధించాడు. ఆంజనేయులు తల్లిదండ్రులు సాధారణ వ్యవసాయ కూలీలు .1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చేరి చదవగా, ఇంటర్ విద్యాభ్యాసం నల్లగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివారు. బిటెక్ విద్యాభ్యాసం రామానంద తీర్థ కళాశాలలో చదివారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని కలలు కన్న 2016 నుంచి పలు పోటీ పరీక్షలు రాశాడు.గ్రూప్ -2 కోచింగ్ తీసుకుని 686 ర్యాంక్ సాధించాడు. గ్రూప్ -1 కోసం ఎలాంటి ప్రత్యేకంగా ఎలాంటి కోచింగ్ తీసుకోకుండా పలు కోచింగ్ సెంటర్ లలో ప్రాక్టీస్ పరీక్షలు రాసి తన ప్రావీణ్యాన్ని మెరుగుపరుచుకున్నాడు. ఈ సందర్భంగా జేరిపోతుల ఆంజేయులు మాట్లాడుతూ తన కుటుంబ ఆర్థిక పరిస్థితులు బట్టి చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నాని నా లాంటి యువత లక్ష్యసాధనకు ఎలాంటి కృషి చేస్తే ఏదైనా సాధించోచ్చాని తాను అలాగే గ్రూప్ -1సాధించానని అన్నారు. పేద ప్రజలకు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

# పత్తి పంట వర్షార్పణం...

ఎర్రబారుతున్న తెల్లబంగారం పంట

పంటలు చేతికొచ్చే వేళ రైతన్నల ఆందోళన

పెట్టుబడులు కూడా నష్టపోయే పరిస్థితిలో పత్తి రైతులు

సంస్థాన్ నారాయణపురం,



సెప్టెంబర్ 26, (ప్రజాజ్యోతి) : మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పత్తి పంటలు పూర్తిగా దెబ్బ తిని రైతులు లక్షల రూపాయలు నష్టాల పాలవుతున్నారు. రైతులు ఎంతో ఆశపడి వేసిన తెల్ల బంగారం పంట కాస్త ఎర్రబారి చనిపోవడం రైతులకు నిరాశనే మిగిలించింది. పండగల వేళ పంటలు చేతికొచ్చే దశలో మొక్కలు చనిపోతుండడం రైతులకు తీరని శోకాన్ని మిగిలిస్తున్నది. రైతన్నలు పెట్టిన పెట్టుబడులు కూడా నీటిపాలయ్యాయని లబోదిబోమంటున్నారు. అప్పులు చేసి పెట్టిన పెట్టుబడులు వర్షార్పణం కావడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఓవైపు వర్షాలకు చెరువుల నిండుతుంటే వరి పంటలు వేసుకోవచ్చుననే రైతన్నల ఆశలు ఒకవైపు మొలకెత్తుతుండగా, మరోవైపు పత్తి పంటలు దెబ్బతిని నీరసించి పోతున్నారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురియడంతో పత్తి మొక్కలు ఎర్రగా మారి చనిపోతున్నాయి. ఇప్పటికే పూత కాయ దశలో ఉన్న పంటలు ఎర్రగా మారి ఆకు ముడుచుకుపోయి మొక్కలు చనిపోతున్నాయి. వేలాది రూపాయలు అప్పులు చేసి పెట్టిన పెట్టుబడులన్నీ మట్టిపాలయ్యాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అసలే ఈ ప్రాంత రైతాంగం ఎక్కువగా పత్తి పంటల పైనే ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. కేవలం వర్షాలపైనే ఆధారపడి రైతులు వ్యవసాయం చేయడం ఇక్కడ రైతులకు జూదంగా మారిపోయింది. వర్షం కారణంగా తాము తీవ్రంగా నష్టపోయామని ప్రభుత్వమే ఆదుకోవాలని రైతన్నలు డిమాండ్ చేస్తున్నారు. సంస్థాన్ నారాయణపురం మండలంలో సుమారు 30 వేల ఎకరాలలో పత్తి పంటలు, 3 వేల ఎకరాలలో వరి, 350 ఎకరాలలో జొన్న, 50 ఎకరాలలో కంది, 30 ఎకరాలలో కూరగాయల సాగు చేస్తున్నట్లుగా మండల వ్యవసాయ శాఖ అధికారిని వర్షిత తెలిపారు. పత్తి పంట దిగుబడి తగ్గిపోయే అవకాశం ఉందని వివరించారు.

# వ్యక్తిత్వాన్ని బట్టి గొప్పవాళ్ళు అవుతారు, కులాన్ని బట్టి కాదు

## చాకలి ఐలమ్మ విగ్రహం ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ సత్యం




చౌటుప్పల్, సెప్టెంబర్ 26 ( ప్రజా జ్యోతి ) :

వ్యక్తిత్వాన్ని బట్టి గొప్పవారు అవుతారు తప్ప కులాన్ని బట్టి కాదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని తంగడపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ వీరనారి, సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహాన్ని శుక్రవారం ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తో కలిసి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన కులానికి చెందిన మహిళ అయి ఉండి భూమి కోసం, భుక్తి కోసం పేదల పక్షాన ఆమె చేసిన పోరాటం గొప్పదన్నారు. చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని పనిచేసినప్పుడే సమాజంలో పేదరికం ఉండదని, అందరినీ ఆదరించి వారి బాగోగులు చూస్తూ పేదవారి అభ్యున్నతి కోసం పోరాడేవాళ్లే చరిత్రలో నిలిచిపోతారని, నాయకులు చాకలి ఐలమ్మ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని పనిచేయాలన్నారు. ఐలమ్మ స్ఫూర్తితో రెయింబవుళ్ళు కష్టపడి మునుగోడు నియోజకవర్గంను రాష్ట్రంలోనే అభివృద్ధి చెందిన నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తానని రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, నాయకులు పబ్బు రాజు గౌడ్, వెన్ రెడ్డి రాజు, పల్లె శేఖర్ రెడ్డి, బత్తుల విప్లవ్, మొగుదాల రమేష్, సామకూర రాజయ్య, యాదయ్య తదితరులతో పాటు పెద్ద ఎత్తున రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# రసాయన వ్యర్థాలను పారబోస్తున్న పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలి

## బాధిత రైతు గుమ్మి నరేందర్ రెడ్డి

చౌటుప్పల్, సెప్టెంబర్ 26 ( ప్రజా జ్యోతి ) : యాదాద్రి భువనగిరి జిల్లాలోని వివిధ మండలాలలో ఏర్పాటు చేసిన రసాయన పరిశ్రమలు తమ తమ పరిశ్రమలలోని రసాయన వ్యర్థాలను విచ్చలవిడిగా ఎక్కడపడితే అక్కడ పారబోస్తున్న పరిశ్రమలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని చౌటుప్పల్ డివిజన్ లోని అంతమ్మగూడెం గ్రామానికి చెందిన బాధిత రైతు గుమ్మి నరేందర్ రెడ్డి పీసీబీ ఉన్నతాధికారులను కోరారు.



శుక్రవారం ఆయన మాట్లాడుతూ పరిశ్రమల నుండి రసాయన వ్యర్థాలు తరలించి నిర్జన ప్రదేశాలలో, పంట పొలాలలో, జాతీయ రహదారుల వెంబడి, మూసీ నదిలో వదిలేస్తున్నారని, ఈ విషయం గురించి పీసీబీ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా తమకు ఏమి సంబంధం లేదు అనే విధంగా వ్యవహరిస్తున్నారని, అంతేకాకుండా మీరే రసాయన వ్యర్థాలను తరలించే వాహనాలను అడ్డుకోవాలని చెప్తున్నట్లుగా నరేందర్ రెడ్డి ఆరోపించారు.

## మద్యం డ్రగ్స్ వద్దు ఆరోగ్యమే ముద్దు

అడ్డగూడూరు సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):%-%యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద విద్యార్థులకు యువతకు వివిధ గ్రామాల ప్రజలకు డ్రగ్స్ నియంత్రణ కార్యక్రమంలోస్థానిక ఎస్సై వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరెంట్ల గ్రామంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు విధులు నిర్వహిస్తున్న తెలుగు పండిట్ రాచకొండ ప్రభాకర్ డ్రగ్స్ నియంత్రణ అవగాహన సదస్సు నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూవిద్యార్థులు యువత మత్తు పదార్థాలకు దోమపానాలకు డ్రగ్స్, గంజాయి,వంటి వాటికి ఎవరు ఆకర్షణ కావద్దని తెలిపారు విద్యార్థుల అలవాట్లపై తల్లిదండ్రులు ఒక నిఘ వేసి ఉండాలని అన్నారుఈ రోజుల్లో విద్యార్థులు మత్తు పాన్యాలకు ఆకర్షణకు అలవాటు పడుతున్నారని అన్నారు ఈ బైకు యాత్ర తెలంగాణ అంతట ప్రభుత్వ స్కూళ్లకు సెలవులు ఉన్న రోజులలో అన్ని జిల్లాల్లో తిరిగి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ.డ్రగ్స్ నియంత్రణ చేయడం కోసం కృషి చేస్తానని రాచకొండ ప్రభాకర్ అన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితో పాటు వివిధ గ్రామాల ప్రజలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# దుర్గామాతకు మహిళల సామూహిక కుంకుమార్చన

**5వ రోజు మహా లక్ష్మీదేవిగా దర్శనమిచ్చిన దుర్గా మాత**

**నవభారత్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా దేవి నవరాత్రుల ఉత్సవాలు**



**పాలకవీడు,సెప్టెంబర్ 26,( ప్రజా జ్యోతి):**

పాలకీడు మండలం మూసి ఒడ్డు సింగారం గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా ఐదవ రోజు నవ భారత్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారు శుక్రవారం శ్రీ మహా లక్ష్మీ దేవి గా భక్తులకు దర్శనం ఇచ్చింది. ఈ సందర్భంగా అయ్యగారు నరసింహ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ మహా లక్ష్మీదేవి అలంకరణ చేయించి భక్తులచే కుంకుమార్చనలు నిర్వహించారు. మహిళలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.వేద మంత్రాలూ, పూజలతో, భవాని భక్తులు జై భవాని అనే భక్తుల నినాదాలతో అమ్మవారి మండపం పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు కుంకుమార్చన అనంతరం ఆ దుర్గమాత అమ్మవారి ఆశీస్సులను అందుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, మహిళలు, నవ భారత్ యూత్ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

# వాటర్ ఫిల్టర్ ను ప్రారంభించన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి




**వలిగొండ సెప్టెంబర్ 26(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

మండలంలోని టేకులసోమారంలో గ్రామ ప్రజల దాహార్తి తీర్చడానికి చౌటుప్పల్ లోని దివీస్ ల్యాబరేటరీ వారి సౌజనిజంతో ఏర్పాటుచేసిన 14 లక్షల 13 వేల రూపాయల విలువగల రెండు వాటర్ ఫిల్టర్ల ను శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసుబా శ్రీనివాస్ రావు, చేగూరి మల్లేశం,కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆఫీస్ లో ఐలమ్మ జయంతి వేడుకలు

మిర్యాలగూడ, సెప్టెంబర్ 26,( ప్రజాజ్యోతి ):

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను శుక్రవారం పట్టణంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి నాయకులు నివాళులు అర్పించారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తితో సమస్యలపై పోరాటం చేయాలని పలువురు నాయకులు అన్నారు. ఈ కార్యక్రమములో దుర్గంపూడి నారాయణ రెడ్డి, భైరం సంపత్, అంగోతు హతిరాం నాయక్,కుందూరు వీరకోటి రెడ్డి,దారాగాని వెంకటేశ్వర్లు,ధనావత్ బాలాజీ నాయక్, కుర్ర సేవ్య నాయక్, ధనావత్ ప్రకాష్ నాయక్, కుర్ర శ్రీను నాయక్, లావూరి శ్రీను, ఆనంద్ నాయక్, దర్శు నాయక్, సచిన్ ఉన్నారు.



# కొండా లక్ష్మణ్ డాక్యుమెంటరీ ఫిలీం ఆవిష్కరణ




**చౌటుప్పల్, సెప్టెంబర్ 26 ( ప్రజా జ్యోతి )**

: తెలంగాణ ఉద్యమానికి ఊతమిచ్చి గల్లీ నుంచి ఢిల్లీ వరకు పోరాటం చేసి తెలంగాణ బాపూజీగా గుర్తింపు తెచ్చుకున్న కొండా లక్ష్మణ్ బాపూజీ పై బడుగు విజయ్ కుమార్ దర్శకత్వంలో చౌటుప్పల్ పట్టణానికి చెందిన చిరందాసు ధనుంజయ నిర్మించిన యూనిటీ డాక్యుమెంట్రీ ఫిల్మ్ ను శుక్రవారం ప్రఖ్యాత గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ ఆవిష్కరించారు. ఈ నెల 27న కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని ప్రముఖ రచయిత మసనం చెన్నప్ప తో కలిసి అశోక్ తేజ యూనిటీ డాక్యుమెంట్రీ ఫిల్మ్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా బాపూజీ జీవన ప్రవాహాన్ని ఎంతో భావోద్వేగంగా చిత్రీకరించిన దర్శక నిర్మాతలకు అశోక్ తేజ అభినందనలు తెలిపారు. తెలంగాణ ధ్వజస్తంభాలను భావితరాలు గుర్తుంచుకునేలా యూనిటీ ఉందని, ప్రేక్షకులంతా ఉచితంగా యూట్యూబ్ లో చూడాలని అశోక్ తేజ విజ్ఞప్తి చేశారు. ఈ చిత్రంలో మాస్టర్ భాను, మైమ్ మధు కీలక పాత్రల్లో నటించారు.

# ఎమ్మెల్యే ఆదేశాలతో రోడ్డు మన మత్తు పనులు ప్రారంభం

**అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే**

**రోడ్డు మరమత్తు పనులు**



ఆలేరు, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి): నిరంతరం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆలేరు పట్టణంలోని రైల్వే గేట్ ప్రాంతంలో రోడ్డు శిథిలావస్థకు చేరుకొని గుంతల మయంగా మారడంతో వాటిపై ప్రయాణించే వాళ్ల వాహనాలు దెబ్బతింటున్నాయని, ప్రజలకు ఇబ్బందులకు గురి అవుతున్నారని వెంటనే రోడ్డు మరమ్మత్తు పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఇచ్చిన ఆదేశాలతో శుక్రవారం రోడ్డు మరమ్మత్తు పనులను అధికారులు చేపట్టారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించడంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక శ్రద్ధ వహించడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రజలు, స్థానిక నాయకులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# వాడపల్లి ఎస్సై పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**– రాష్ట్ర గిరిజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ధీరావత్ రవి నాయక్**




మిర్యాలగూడ,సెప్టెంబర్ 26, ( ప్రజాజ్యోతి ): దామరచర్ల మండలం కొత్తపేట తండకు చెందిన ధనావత్ సాయి సిద్దు పై వాడపల్లి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి,వారి సిబ్బంది విచక్షణ రహితంగా చిత్రహింసలకు గురిచేసినందుకు వారి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ధీరావత్ రవి నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం టిఆర్జీఎస్ బృందం ధనవత్ సాయి సిద్దు ను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన యువతపై పోలీసులు ఇలాంటి దౌర్జన్యాలకు పాల్పడితే అది రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ పై విశ్వాసాన్ని దెబ్బతీస్తుందన్నారు. ఈ ఘటనపై ఎస్సీ ఎస్టీ కమిషన్, మానవ హక్కుల కమిషన్ లకు స్వయంగా వెళ్లి సాయి సిద్దు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారని దర్యాప్తు చేసి ఎస్సై కానిస్టేబుల్ పై అట్రాసిటీ కేసు నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ని పోలీసు ఉన్నతాధికారులు వెనకేసుకొరావడం ఎలాంటి విచారణ చేపట్టకుండానే సామాజిక మాధ్యమంలో ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, పోలీస్ వారిని ఏ తప్పు చేయలేదని ప్రకటనలు రావడం సరికాదన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు దర్యాప్తు టీమును వేసి విచారణ చేసి తప్పు చేసిన ఎస్ఐ, సంబంధిత సిబ్బంది లపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు. గిరిజన బిడ్డలపై ఇలాంటి థర్డ్ డిగ్రీ లు పునరావృతం కాకుండా సమాజం మొత్తం అండగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి ఆర్ జి ఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు ధీరావత్ శ్రీను నాయక్,ఉద్యోగుల విభాగ రాష్ట్ర అధ్యక్షుడు జటావత్ చంద్రుడు నాయక్,జిల్లా యువజన విభాగ అధ్యక్షులు ధనావత్ నరేష్ నాయక్, గిరిజన నాయకులు చిట్టి నాయక్, వీరా నాయక్, నాగు నాయక్,రాజు నాయక్, గణేష్ నాయక్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ సంబరాలు

**– మాజీ ఎమ్మెల్యే సతీమణి పైళ్ల వనిత శేఖర్ రెడ్డి**

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి)**

పట్టణ కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ ఉత్సవాలలో మాజీ ఎమ్మెల్యే సతీమణి పైళ్ల వనిత శేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె బతుకమ్మ ఆడుతూ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ వేడుకలు అన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలతో పాటు,శాస్త్రీయ కోణం దాగి ఉందని,బతుకమ్మ పండుగలో వాడే పసుపు,కుంకుమ,అలాగే బతుకమ్మలను నిమజ్జనం చేయడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరూ బతుకమ్మ ఉత్సవాలను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని అన్నారు. నియోజకవర్గ ప్రజలందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్, మాజీ మహిళ కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్లు, బిఆరెస్ పార్టీ మహిళ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎల్ఓసి చెక్కు పంపిణి



వలిగొండ సెప్టెంబర్26(ప్రజాజ్యోతి ప్రతినిధి )

: మండల%శీ%లోని సుంకిశాలకు చెందిన కొమ్మగాని కలమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముందస్తుగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు అయిన ఎల్ఓసి 2 లక్షల 70 వేల రూపాయల చెక్కును శుక్రవారం బాధిత కుటుంబానికి స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో చెరుకు శివయ్య గౌడ్,ఈతప రాములు, పోలేపల్లి వీరస్వామి, రాచమల్లశంకరయ్య, ఇంజమూరి రమేష్ ,పోలేపల్లి నరసింహ, రాగిరు మల్లేష్ గౌడ్, కొమ్మగాని ఐలయ్య గౌడ్ పాల్గొన్నారు.

# కబ్జాల చెర నుండి ప్రభుత్వ భూములు విడిపించాలంటూ సబ్ కలెక్టర్ కు వినతి



మిర్యాలగూడ, సెప్టెంబర్ 26,( ప్రజాజ్యోతి ):

మిర్యాలగూడలో కబ్జాలకు గురి అయిన ప్రభుత్వ కబ్జాలకు గురి అయిన ప్రభుత్వ, సీలింగ్ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలంటూ శుక్రవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కు ఫిర్యాదు చేశారు మిర్యాలగూడ అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి దేవులపల్లి కార్తీక్ రాజు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని తాళ్లగడ్డ శివారులో సర్వేనెంబర్ 60,61 లో ఉన్న సీలింగ్ భూములు, సర్వే నెంబర్లు 118, 519 లలో ఉన్న చెరువు శిఖం భూములను ఇటీవల కొందరు కబ్జా చేస్తూ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, ప్రభుత్వ భూములను కాపాడాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషిచేస్తా

వలిగొండ సెప్టెంబర్ 26(ప్రజాజ్యోతి ప్రతినిధి)

: కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడు అంబాల నరేందర్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల%శీ%లోని జాలుకాల్వలో కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ అధ్యక్షునిగా ఆయనను ఎన్నుకున్నారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి అందరి సహకారంతో తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఉపాధ్యక్షునిగా సామ సుమన్ రెడ్డి, యూత్ అధ్యక్షునిగా మారోజు నాగరాజు, కార్యదర్శిగా గడిగా వెంకటేశం, మైనార్టీ సెల్ అధ్యక్షులుగా షేక్ చాంద్ పాశ, కార్యవర్గ సభ్యులుగా సిర్పంగి దానయ్య, కళ్లెం యాదగిరి, దీపక్ రెడ్డి, మద్దెల రాజు, అంబుల నరేష్ తదితరులను ఎన్నుకున్నారు.



# ఘనంగా చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు




అడ్డగూడూరు సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):-

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం లక్ష్మీదేవి కాల్వ గ్రామానికి చెందిన రజక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కినపల్లి నర్సయ్య ఆధ్వర్యంలో హైదరాబాదులోని రవీంద్రభారతిలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమికోసం, భుక్తి కోసం, ఎట్టి చాకిరి విముక్తి కోసం పోరాట స్ఫూర్తిని చాటి చెప్పిన నిప్పు కనిక మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన వీర వనిత చాకలి ఐలమ్మ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు , బహుజన చైతన్యానికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ పోరాటం మరువలేనిది అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను గ్రామ గ్రామాన జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవి కాలువ మాజీ ఉప సర్పంచ్ కన్నెబోయిన గంగరాజు, దామెర్ల వీరయ్య, నీలగిరి అంతయ్య, పొన్నాల భాస్కర్, పొన్నాల నరసయ్య, రాములు, సత్తయ్య, కోటయ్య, వెంకన్న, శ్రీను, పిచ్చయ్య, నాగయ్య, విజయ్ కుమార్ సోమయ్య,రవి,చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# చిరుమర్తి పరామర్శ




రామన్నపేట సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి

మండలంలోని ఇస్కిల్ల గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పైళ్ల ప్రతాపరెడ్డి మరియు అదే గ్రామానికి చెందిన పైళ్ల సత్యనారాయణ రెడ్డి అనారోగ్యానికి గురై ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విషయం తెలుసుకొని ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకుని మనోధైర్యం కల్పించారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ పైల వెంకటరెడ్డి, కన్నెబోయిన బలరాం తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట కలెక్టరేట్,సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):త్వరలో జరుగనున్న ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల విధులను సక్రమంగా, బాధ్యతాయుతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లో త్వరలో నిర్వహించనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి ఆర్ఓ, ఏఆర్ఓల ట్రైనింగ్ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు.స్థానిక సంస్థల ఎన్నికలు కీలకంగా, బాధ్యతాయుతంగా ఉంటాయని అన్నారు.ప్రజల ఆకాంక్ష, నమ్మకం ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని, రిటర్నింగ్ ఆఫీసర్ కు కీలక బాధ్యతలు ఉంటాయని తెలిపారు.ఎలక్షన్ కమిషన్ రూల్స్ ప్రకారం ప్రతి ఒక్కరు నడుచుకోవాలని అన్నారు.ఎలక్షన్ ప్రారంభం నుండి బ్యాలెట్ బాక్స్ అప్పగించే వరకు ఆర్వో బుక్ మైంటైన్ చేయాలని,అప్డేట్ సూచనలను పాటించాలని, ఎన్నికలు చట్టబద్ధమైనందున రూల్ పొజిషన్ పాటించాలని ,అసిస్టెంట్ ఆర్వోలు సైతం బాధ్యతయుతంగా ఉండాలని అన్నారు.ఆర్వోల సూచనలను ఏఆర్ఓలకు తెలియచేయాలని ఎన్నికల అధికారులు, ఆర్వోలు, ఏఆర్వోలు కలిసికట్టుగా సమిష్టి కృషితో, బాధ్యతాయుతంగా ఎన్నికల విధులు నిర్వహించి జిల్లాకు మంచి పేరు తేవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, జడ్పీ సీఈవో వివి.అప్పారావు, డిపిఓ యాదగిరి, ఆర్వోలు, ఏఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.



# దుర్గమ్మ పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



రామన్నపేట సెప్టెంబర్ 26

మండల కేంద్రంలోని చెన్నకేశవ ఆలయం వద్ద మరియు జనం పెల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన శరన్నవరాత్రి దుర్గ మాత పూజా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులు రామన్నపేట పట్టణం పై మరియు జనం పెల్లి గ్రామం పై ఉండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని దుర్గామాతను వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సాల్వేర్ అశోక్, వేమవరం సుధీర్ బాబు,రేఖ యాదయ్య,,ఎండి అమీర్,ఆవుల శ్రీధర్,ఎండి అజాజ్,బొల్లం సతీష్,జాల అమరేందర్ రెడ్డి, నల్ల సైదులు, బాసాని రాజు, కల్లూరి నరేష్, వంగాల సంపత్, గట్టు శేఖర్ పాల్గొన్నారు.

# సీఎంఆర్ లక్ష్యాన్ని గడువులోపు పూర్తి చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ కె.సీతారామారావు

సూర్యాపేట కలెక్టరేట్,సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):సీఎంఆర్ లక్ష్యాన్ని గడువులోపు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ కె.సీతారామారావు ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ లో మిల్లర్లు,అధికారులతో సీఎంఆర్ పై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం సీఎంఆర్ గడువు నవంబర్ 12 నాటికి పెంచడం జరిగిందని తెలిపారు.మిల్లర్లు అందరూ సహకరించి గడువు నాటికి సీఎంఆర్ లక్ష్యాన్ని పూర్తి చేయాలని అన్నారు.మిల్లులను ఎప్పటికప్పుడు అధికారులు తనిఖీ చేస్తూ సీఎంఆర్ పూర్తి చేసే విధంగా చూడాలని ఆదేశించారు.వచ్చే సీజన్ కు సంబంధించి ప్రతి మిల్లర్ తప్పనిసరిగా బ్యాంకు గ్యారంటీ సమర్పించవలసిందిగా పేర్కొన్నారు.ఈ సమావేశంలో డిఎస్ఓ మోహన్ బాబు,డిఎం రాము, ఏఎస్ఓ శ్రీనివాసరెడ్డి, మిల్లర్లు,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మూసి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26(ప్రజాజ్యోతి)**

:మూసి ఎగువ ప్రాంతం నుండి పెద్ద మొత్తంలో వరద వస్తున్నందున మూసి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రస్తుతం మూసి ఎగువ నుండి 6500 క్యూసెక్కుల ఇన్ ఫ్లో ఉండగా, కాలువలు,గేట్లు కలుపుకొని 6870




క్యూసెక్కుల ఔట్ ఫ్లో ఉందని ,మూసి ప్రాజెక్టు మొత్తం సామర్థ్యం 645 అడుగులకు గాను ప్రస్తుతం 643.77 అడుగులు ఉందని తెలిపారు.హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ ల నుండి సుమారు 26వేల క్యూసెక్కుల నీరు కిందికి వదిలే అవకాశాలు ఉన్నందున జిల్లాలోని మూసి నదికి శనివారం ఉదయం వరకు ప్రవాహం పెరిగే అవకాశం ఉందన్నారు.అందువల్ల శుక్రవారం రాత్రి నుండే ప్రజలు, ముఖ్యంగా మూసి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.ప్రత్యేకించి పై నుండి ఎక్కువ మొత్తంలో నీటి ప్రవాహం వస్తే భీమారం లో లెవెల్ కాజ్ వే వద్ద రాకపోకలకు సమస్య ఏర్పడుతుందని,ఇబ్బందులు ఏర్పడతాయని, దీనిని దృష్టిలో ఉంచుకొని ఎవరు ఈ లో లెవెల్ కాజ్ వేని దాటే ప్రయత్నం చేయవద్దని అన్నారు.మూసీ నదిలోకి చేపలు పట్టేందుకు, బట్టలు ఉతికేందుకు, ఈత కొట్టేందుకు ఎవరు వెళ్లవ ద్దని, లో లెవెల్ కాజ్ వే లు దాటడానికి ప్రయత్నించవద్దని విజ్ఞప్తి చేశారు.

# మహాలక్ష్మి అలంకారంలో అమ్మవారి దర్శనం

**హుజూర్ నగర్ సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)**

శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయం నందు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా శోభాయమానంగా కన్నుల పండుగగా జరుగుతున్నాయి.శుక్రవారం అమ్మవారు శ్రీమహాలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చరు. వేకువజామునే అభిషేకములు సహస్రనామార్చన లలితా సహస్రనామ పారాయణము ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నరగిరి నాధుని నరసింహచార్యులు మాట్లాడుతూ అమ్మవారు శ్రీ మహాలక్ష్మి స్వరూపంలో ఇరువైపులా గజరాజులు ఉండగా చతుర్భుజాలతో ఒక హస్తం అభయ ముద్రలో రెండు హస్తాలలో కమలాలతో ఒక హస్తంతో కనకధార కురిపిస్తు తన చల్లని చూపులతో ముల్లోకాలను కాపాడుతుందని మహాలక్ష్మి అమ్మవారిని ఉపాసిస్తే శీఘ్ర పలితాలు కలుగుతాయని దర్శించిన వారికి ఐశ్వర్యం సౌభాగ్యం అష్టసిద్ధులు అమ్మవారు ప్రసాదిస్తుందని తెలియజేసారు.



అన్నమయ్య భజన మండలి వారిచే రాత్రి కచేరి నిర్వహించడం జరిగింది. గాయకులు బాచిమంచి కొండయ్య చప్పిడి బిక్షం ఆకుల రాము ఆలపించిన భక్తి గీతాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో కెవిఎన్ మూర్తి వీర్లపాటి రమేష్ మట్టపల్లి శ్రీమన్నారాయణ ఊటుకూరి బాలాజీ అనిల్ జగదీష్ అశోక్ సుధీర్ రెడ్డి కనకదుర్గ సేవా సమాజం సభ్యులు పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట కలెక్టరేట్,సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం నేటి యువతకు స్ఫూర్తిదాయకం కావాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లో నిర్వహించిన చాకలి ఐలమ్మ 130 వ జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పటి విషమ పరిస్థితులలో వెనుకబాటు వర్గాల వారికి న్యాయం జరగాలని కసితో ముందుకు సాగి చాకలి ఐలమ్మ పోరాటం చేశారని అన్నారు.ఆమె ఆకాంక్ష మేరకు సమాజంలో మార్పు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఒక వ్యవస్థను అందరు కలిసి ముందుకు తీసుకువెళ్తే ఆ ఫలితాలు సమాజానికి, దేశానికి, జిల్లాల అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు.తెలంగాణలో రైతాంగ పోరాటంలో భాగంగా, అన్యాయానికి, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా ధైర్యంగా నిలబడి చాకలి ఐలమ్మ చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. ఆమె త్యాగాలు, పోరాట స్ఫూర్తి భావితరానికి దిశానిర్దేశం చేస్తాయని అన్నారు.ఆమెను స్ఫూర్తిగా తీసుకొని పది మందికి సహాయం చేయాలని అన్నారు.అదనపు కలెక్టర్ కె.సీతారామరావు



మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాటపటిమతో తప్పును ఎదిరించే ధైర్యశాలిగా, ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడే ఎదుర్కొనే శక్తిగా ఎందరికో ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి నరసింహ, డీఈవో అశోక్, డిపిఓ యాదగిరి,ఎస్సీ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ , ట్రైబల్ వెల్ఫేర్ అధికారి శంకర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, టీఎన్జీవోస్ జిల్లా సెక్రటరీ దున్న శ్యామ్, బీసీ సంఘం నాయకులు పద్మ, సైదులు, సత్యనారాయణ పిళ్ళై, చల్లమల్ల నరసింహ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**హుజూర్ నగర్ సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో గల అమరవీరుల స్తూపం వద్ద ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో పట్టణ లాండ్రీ యూనియన్ నాయకులుఇందిరాల నరసింహారావు,ఇందిరాల



రాంబాబు, అలవాల ఉపేందర్, అంజి, శ్రీనివాస్ పిచ్చయ్య, రామారావు, నాగేశ్వరరావు, నరసింహారావు, తిరుపతయ్య, రాజేష్, శంకర్, గురుమూర్తి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# నా విషయం తేల్చకుంటే జీవసమాధి అవుతాను: మాజీ డీఎస్పీ నళిని

### నవమి లోపు తన విషయం తేల్చకుంటే మరణమే శరణ్యమని వ్యాఖ్య

### తన విషయం రేవంత్ రెడ్డి పట్టించుకోవడం లేదని విమర్శ

**హైదరాబాద**

సంధ్య ఘటనలో రేవతి కుటుంబాన్ని ఆదుకోవడానికి వారం రోజులు కూడా పట్టలేదని వ్యాఖ్య

వచ్చే నవమి లోపు తన విషయం తేల్చకపోతే మరణమే శరణ్యమని, జీవసమాధి అవుతానని మాజీ డీఎస్పీ నళిని అన్నారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ఆమె తన పదవికి రాజీనామా చేసిన విషయం విదితమే. మరణ వాంగ్మూలం పేరుతో ఆమె తన సామాజిక మాధ్యమాల్లో గత వారం రోజులుగా పలు పోస్టులు పెడుతూ వస్తున్నారు. తాజాగా శుక్రవారం మరో పోస్టును విడుదల చేశారు. తన సమస్యను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకోవడం లేదని ఆమె ఆరోపించారు. తన మరణ వాంగ్మూలాన్ని ఆర్డీవోతో నమోదు చేయించడం మినహా ఇప్పటివరకు చేసిందేమీ లేదని విమర్శించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన రేవతి కుటుంబాన్ని ఆదుకోవడానికి వారికి వారం రోజులు కూడా పట్టలేదని, కానీ తన విషయంలో సంవత్సరాల తరబడి కావాలనే జాప్యం చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఏ అధికారిని అయినా సస్పెండ్ చేస్తే ఆరు నెలల్లోపు విచారణ పూర్తి చేయాలని ఆమె తెలిపారు. విచారణ సమయంలో 1/3 లేదా 1/2 జీతాన్ని జీవన భృతి కింద ఇవ్వవలసి ఉంటుందని అన్నారు. అలా ఇవ్వకపోవడం నేరం కిందకు వస్తుందని ఆమె పేర్కొన్నారు. ముఖ్యమంత్రికి తాను 21 నెలల కిందట ఇచ్చిన నివేదికపై ఇంకా చర్యలు తీసుకోకుండా ఉన్నారని ఆమె వాపోయారు.

# భారీ వర్షాలపై సీఎం సమీక్ష..

### కీలక ఆదేశాలు..

**హైదరాబాద్**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ఉన్నతాధికారు లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్ మహానగరంతోపాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని సచి ఎాలయంలో.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతోపాటు వివిధ శాఖల ఉన్నతా ధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఆ క్రమంలో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని.. అలాగే నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా సీఎం ఆదేశించారు.